www.vishalabharati.com
epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్
02 జూలై 2023
సంపుటి:1 సంచిక:252

# విశాల భారతి

తెలుగు దినపత్రిక


## విద్యార్థులకు మెట్రో గుడ్ న్యూస్

**- జూలై 1 నుంచి పాస్..**

**హైదరాబాద్ విశాలభారతి :** విద్యార్థులకు హైదరాబాద్ మెట్రో శుభవార్త చెప్పింది. ఇకపై మెట్రోలో కూడా స్టూడెంట్ పాస్ ప్రవేశపెడుతున్నామని, జూలై 1 నుంచే ఈ పాస్ అమలులోకి వచ్చిందని ప్రకటించింది. మెట్రో రైల్ సూపర్ సేవర్ స్టూడెంట్ పాస్2023 పేరుతో తీసుకొని వస్తున్న ఈ పాస్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మెట్రో

..మిగతా 2 లో







# ఏం చేసినా జనగర్జనను ఆపలేరు

## సభను విఫలం చేయాలని బీఆర్ఎస్ విశ్వప్రయత్నాలు

- అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తోంది
- ప్రజల గుండెల్లో నుంచి పొంగులేటిని చెరపలేరు
- ప్రజాస్వామ్య బద్ధంగా పోరాటం చేస్తాం
- మాజీ ఎంపీ పొంగులేటి
- నేడు రాహుల్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

**ఖమ్మం - విశాలభారతి :**

ఖమ్మం జిల్లాలో నిర్వహించబోయే కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభకు అధికార పార్టీ ఎన్ని అడ్డంకులు సృష్టించిన విజయవంతం చేయనున్నామని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తనతో పాటు ప్రముఖ నాయకులు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సమక్షంలో చేరనున్నారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ జనగర్జన బహిరంగ సభకు ప్రజల నుంచి వస్తున్న విశేష స్పందనను

..మిగతా 2 లో



## ఖమ్మంలో బీఆర్ఎస్‌కు షాక్

- కీలక నేతలు గుడ్ బై
- అధికారపార్టీని వీడిన కోరం కనకయ్య
- 56 మంది సర్పంచ్ లు, 26 మంది ఎంపీటీసీలు కూడా..

**తెలంగాణ బ్యూరో విశాలభారతి :** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ నేతలు పెద్ద ఎత్తున రాజీనామా బాట పట్టారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య అధికార పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. కనకయ్యతో పాటు ఆయన అనుచరులు, ఇల్లందు నియోజకవర్గవ్యాప్తంగా పలువురు నాయకులు బీఆర్ఎస్‌కు

..మిగతా 2 లో

## త్వరలో మూసీ బ్రిడ్జ్‌లకు శంకుస్థాపన

### రూ.10 వేల కోట్లతో ఎక్స్‌ప్రెస్ స్కైవే ప్రతిపాదన

- మా వినతులపై ప్రధాని తీపికబురు అందించాలి
- ఆగస్టు 15న సోలార్ సైకిల్ ట్రాక్ ప్రారంభోత్సవం
- త్వరలో మల్లంపేట్ వద్ద 21వ ఇంటర్ చేంజ్
- నార్సింగి ఇంటర్ ఛేంజ్ ప్రారంభోత్సవంలో మంత్రి కేటీఆర్

2 లో





## మరోసారి బీజేపీ నేత జితేందర్ రెడ్డి ట్వీట్

- రఘునందన్ రావుకు మద్దతు
- బీజేపీ అధికార ప్రతినిధి చేయాలని డిమాండ్

**హైదరాబాద్ విశాలభారతి :** దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావును బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి చేయాలనే డిమాండ్‌కు తాను మద్దతిస్తున్నానని మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి ప్రకటించారు. శనివారం ట్విట్టర్ వేదికగా జితేందర్ ఈ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ నాయకత్వంపై రఘునందన్ రావు కొంతకాలంగా అసంతృప్తిగా ఉన్నారు. బీజేపీ శాసనసభపక్ష పదవిని రఘునందన్ రావు ఆశిస్తున్నారనే ప్రచారం సాగుతుంది. బీజేపీ శాసనసభ పక్ష నేతగా ఉన్న రాజాసింగ్ పై బీజేపీ నాయకత్వం సస్పెన్షన్ వేటు వేసింది. దీంతో బీజేపీ శాసనసభపక్ష నేతను పార్టీ ఇంకా నియమించలేదు. మరోవైపు రాజాసింగ్ పై సస్పెన్షన్ ను కూడ ఎత్తివేయలేదు. దుబ్బాక అసెంబ్లీ ఉప ఎన్నికల్లో తాను ఎమ్మెల్యేగా విజయం సాధించిన తర్వాత బీజేపీ గ్రాఫ్ పెరిగిందని రఘునందన్ రావు అభిప్రాయంతో ఉన్నారు. గత కొంతకాలంగా తెలంగాణ బీజేపీలో ఒకరిపై మరోకరు పరోక్షంగా విమర్శలు, ఆరోపణలు చేసుకుంటున్న పరిస్థితి నెలకొంది. బండి సంజయ్ ను పార్టీ అధ్యక్ష పదవి నుండి తప్పించాలని కొందరు నేతలు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రి అమిత్ షా ను కలిసి మార్చాలని కోరినట్టుగా ప్రచారం సాగుతుంది.



## హస్తం దూకుడు

### టీ కాంగ్రెస్ టికెట్ల కసరత్తు షురూ

- 70 సీట్లకు ముందస్తుగా అభ్యర్థుల ప్రకటన
- ఆవావహుల లిస్ట్ అధిష్ఠానానికి
- ఒక్కో స్థానంలో ముగ్గురు పోటీ
- హైకమాండ్ వద్ద 200 మంది లిస్ట్

2 లో

## దుర్మార్గపు చర్యలు పనికిరావు

- నీతిగా ప్రజా క్షేత్రంలో ఎదుర్కోవాలి
- మరోసారి భావోద్వేగానికి గురైన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి
- నా కూతురిని అడ్డుపెట్టుకుని గెలవాలనుకోవడం అధర్మం అంటూ ఫైర్

**జనగామ - విశాలభారతి :**

జనగామ ఎమ్మెల్యే మరోసారి భావోద్వేగానికి గురైయ్యారు. నీతిగా ప్రజాక్షేత్రంలో ఎదుర్కోవాలే తప్ప.. తన కుమార్తె, అల్లుడుని ప్రేరేపించడం మంచిది కాదని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి మండిపడ్డారు. రాజ్యాంగ బద్ధంగా తన బిడ్డను ఏమనలేక హైకోర్టును ఆశ్రయించారని తెలిపారు. శనివారం జనగామ జిల్లా కేంద్రంలో తెలంగాణ డయాగ్నోస్టిక్ సెంటర్లోని నూతనంగా

..మిగతా 2 లో








# హస్తం దూకుడు

## టీ కాంగ్రెస్ టికెట్ల కసరత్తు షురూ

**హైదరాబాద్ విశాలభారతి :** తెలంగాణ కాంగ్రెస్ అప్పుడే టికెట్ల కసరత్తు మొదలు పెట్టింది. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు అక్టోబర్ మొదటి వారంలో షెడ్యూల్ విడుదల అవుతుందని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే పార్టీలో చేరికలు పెరగడంతో క్యాడర్ అంతా ఉత్సాహంగా ఉంది. ఈ క్రమంలో దాదాపు 70 అసెంబ్లీ సీట్లకు ముందస్తుగా టికెట్లు కన్ఫార్మ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. చివరి నిమిషంలో టికెట్లు కేటాయించడం ద్వారా అభ్యర్థుల మధ్య గందరగోళం ఏర్పడటమే కాకుండా.. ప్రచారం చేసుకోవడానికి కష్టం అవుతుంది. అందుకే ఎలాంటి సమస్య లేని నియోజకర్గాల్లో ముందుగానే అభ్యర్థులను నిర్ణయించనున్నట్లు టీపీసీసీ వర్గాలు చెప్పాయి.

రాష్ట్రంలోని 70 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి సెగ్మెంట్‌కు ముగ్గురి చొప్పున ఆశావాహుల లిస్టును తయారు చేసి అధిష్టానానికి పంపినట్లు తెలుస్తున్నది. ముగ్గురు అభ్యర్థుల బలాబలాలను కూడా నివేదికలో పొందు పరిచింది. గత చరిత్ర, ఆర్థిక, అంగ బలాలను కూడా ప్రస్తావిస్తూ నివేదిక సిద్ధం చేశారు. కొన్ని నియోజకవర్గాల్లో ఒకరిద్దరి పేర్లు మాత్రమే ఏఐసీసీకి చేరినట్లు తెలుస్తున్నది. దాదాపు 200 మంది అభ్యర్థుల లిస్టును ఏఐసీసీకి పంపారని.. ఇందులో నుంచి తొలి జాబితాను సిద్ధం చేయనున్నట్లు సమాచారం.

కాంగ్రెస్ తరపున బరిలోకి దిగి రెండు, మూడు కంటే ఎక్కువ సార్లు ఓడిపోయిన అభ్యర్థులను టీపీసీసీ అసలు పరిశీలనకు కూడా తీసుకోలేదని తెలుస్తున్నది. వరుస ఓటములు ఎదుర్కొన్న వారు.. చాలా కాలం నుంచి పార్టీ కార్యక్రమాలు, నియోజకవర్గంలో ప్రజలకు దూరంగా ఉన్న వారికి ఈ సారి టికెట్లు దక్కవని స్పష్టం చేసినట్లు తెలుస్తున్నది. ఆయా నియోజకవర్గాల్లో యాక్టీవ్‌గా ఉన్న వారికి, యువతకు అవకాశం ఇవ్వనున్నట్లు సమాచారం.కర్ణాటక ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ క్యాడర్‌లో ఉత్సాహం నెలకొన్నది. బలమైన బీఆర్‌ఎస్‌ను ఎదుర్కోవాలంటే కాంగ్రెస్ వల్లనే సాధ్యం అవుతుందనే సందేశం ప్రజల్లోకి వెళ్లింది. బీజేపీ పార్టీవి అన్నీ ఉత్తమాటలే అని తెలుసుకున్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం చాలా మంది ఆశావాహులు రెడీ అయ్యారు. వీరందరినీ ఇప్పుడే జల్లెడ పట్టాలని టీపీసీసీ నిర్ణయించింది. దీనిలో భాగంగానే వరుస ఓటములు ఎదుర్కొన్న వారికి టికెట్‌ను నిరాకరిస్తోంది. ఏఐసీసీకి పంపిన లిస్టును క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత.. కనీసం 50 నుంచి 60 స్థానాలకు జాబితా వెలువడే అవకాశం ఉందని.. వారి లిస్టును హైకమాండ్ ముందుగానే ప్రకటిస్తుందని సమాచారం.

## దుర్మార్గపు చర్యలు పనికిరావు

**మొదటిపేజీ తరువాయి**

ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అమాయకురాలైన తన కుమార్తెను అడ్డుపెట్టుకుని, అల్లుడిని ప్రేరేపించడం మంచిది కాదని అన్నారు. కష్టపడి జీవిస్తున్న తన బిడ్డను మూర్ఖులు రోడ్డుపాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 'నా బిడ్డను రోడ్డుపాలు చేస్తున్న వారిని భగవంతుడు క్షమించడు, నా కుమార్తెను, అల్లుడుని ప్రేరిపించడం మంచిది కాదు. ప్రజాక్షేత్రంలో నన్ను ఎదుర్కోలేక ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారు. రాజ్యాంగ బద్ధంగా నా బిడ్డను ఏమనలేక హైకోర్టును ఆశ్రయించాను. కష్టపడి పని చేసుకుని జీవనం సాగిస్తున్న నా కుమార్తెను అడ్డుపెట్టుకుని నాపై గెలవాలనుకోడం అధర్మం. స్థలం విషయంలో నా బిడ్డను కొందరు నాయకులు తప్పుదోవ పట్టిస్తున్నారు' అని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

**అసలేం జరిగిందంటే..**

ఎమ్మెల్యే కుమార్తె తుల్జా భవానీ రెడ్డి తన సంతకాన్ని.. తండ్రి ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఫోర్జరీ చేశారని ఉప్పల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలోనే సిద్దిపేట జిల్లా చేర్యాలలో తన పేరిట ఉన్న భూమిని ఆయన పేరు మీదకు మార్చుకున్నారని పేర్కొన్నారు. ఇదే అంశంపై ముత్తిరెడ్డి స్పందించి వివరణ ఇచ్చారు. చేర్యాలలో 1200 గజాల భూమి తన కుమార్తె పేరు పైనే ఉందని.. ఎలాంటి ఫోర్జరీ చేయలేదని ఆయన పేర్కొన్నారు. తన కుమార్తెని రాజకీయ ప్రత్యర్థులు తప్పుదోవ పట్టించారని ధ్వజమెత్తారు. ఆమె చేస్తున్న ఆరోపణల్లో నిజంలేదని తెల్చి చెప్పారు. తమ కుటుంబ సమస్యను ప్రత్యర్థులు పావుగా ఉపయోగించుకుంటున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి.. తన కుమార్తె, అల్లుడు ఆయన కార్యక్రమాలు అడ్డుకుంటున్నారని హైకోర్టులో పిటిషన్ వేశారు. జూన్ 22న పోలీస్‌స్టేషన్‌లో వారిపై ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు పట్టించుకోవడం లేదని ఆయన పిటిషన్‌లో పేర్కొన్నారు.

## విద్యార్థులకు మెట్రో గుడ్ న్యూస్

**మొదటిపేజీ తరువాయి**

ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. విద్యార్థులు త్వరగా స్కూల్స్, కాలేజీలకు చేరుకొని.. తిరిగి ఇంటికి తిరిగి రావడానికి మెట్రో రైలు సేవలను ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

మెట్రో స్టూడెంట్ పాస్ పొందేందుకు 1998 ఏప్రిల్ 1 తర్వాత పుట్టిన వారందరూ అర్హులే అని తెలిపారు. ఈ ఆఫర్ కింద విద్యార్థులు 20 ట్రిప్పులకు మాత్రమే చెల్లించి.. అన్ని ఫేర్ జోన్లలో 30 ట్రిప్పుల వరకు ఉచితంగా ప్రయాణించే అవకాశం ఉంటుందని ఎన్వీఎస్ రెడ్డి పేర్కొన్నారు. కాగా, మెట్రో స్టూడెంట్ పాస్ కోసం.. విద్యార్థులు తప్పని సరిగా బ్రాండెడ్ స్మార్ట్ కార్డు కొనుగోలు చేయాలని సూచించారు. ఒక విద్యార్థికి ఒక స్మార్ట్ కార్డు మాత్రమే జారీ చేస్తామని.. కొనుగోలు చేసిన దగ్గర నుంచి 30 రోజుల పాటు చెల్లుతుందని మెట్రో ఎండీ చెప్పారు.

స్టూడెంట్స్ ఈ బ్రాండ్ న్యూ మెట్రో కార్డును ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ్య ఎంపిక చేసిన మెట్రో స్టేషన్లలో కొనుగోలు చేయవచ్చు. రెడ్ లైన్‌లో జేఎన్‌టీయూ కాలేజ్, ఎస్ఆర్ నగర్, అమీర్‌పేట, దిల్‌సుఖ్‌నగర్, విక్టోరియా మెమోరియల్ స్టేషన్లలో.. గ్రీన్ లైన్‌లో నారాయణగూడ స్టేషన్‌లో.. బ్లూ లైన్‌లో నాగోల్, పరేడ్ గ్రౌండ్స్, బేగంపేట, రాయదుర్గం మెట్రో స్టేషన్లలో ఈ స్మార్ట్ కార్డులు అందుబాటులో ఉంటాయి.ఈ స్టూడెంట్ పాస్ ఆఫర్ 1 జూలై 2023 నుంచి 21 మార్చి 2024 వరకు 9 నెలల పాటు మాత్రమే అందుబాటులో ఉంటుందని ఎన్వీఎస్ రెడ్డి చెప్పారు.

## ఖమ్మంలో బీఆర్ఎస్‌కు షాక్

**మొదటిపేజీ తరువాయి**

గుడ్‌బై చెప్పారు. మొత్తం 56 మంది సర్పంచ్‌లు, 26 మంది ఎంపీటీసీలు కారు పార్టీని వీడుతున్నట్లు ప్రకటించారు. వీరంతా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. ఆదివారం ఖమ్మంలో కాంగ్రెస్ భారీ బహిరంగ సభ నిర్వహించనుంది. ఈ సభకు రాహుల్ గాంధీ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు.

పొంగులేటి అనుచరవర్గం అంతా కాంగ్రెస్ లోకే ! ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెంట చాలామంది వెళ్లే అవకాశం కనిపిస్తోంది. జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం సీనియర్ నేత, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి తెల్లం వెంకట్రావ్, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, మాజీ డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, మేకల మల్లిబాబు యాదవ్, రాష్ట్ర మార్క్ ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ వెంట ఉన్నారు. నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం కూడా పొంగులేటి వెంట వెళ్తారని ప్రచారం జరుగుతోంది. వీరందర్నీ ఇంకా బీఆర్ఎస్ సస్పెండ్ చేయలేదు. వారే రాజీనామాలు చేస్తున్నట్లుగా ప్రకటించారు.

**జూపల్లితో పాటు కూడా**

**పెద్ద ఎత్తున నేతలు కాంగ్రెస్ లో చేరిక**

మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావుకు అచ్చంపేట, గద్వాల, నాగర్ కర్నూల్, అలంపూర్, వనపర్తి, కొల్లాపూర్, మక్తల్ నియోజక వర్గాల్లో సొంత వర్గం ఉంది. 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున కొల్లాపూర్ లో పోటీ చేసిన జూపల్లి.. కాంగ్రెస్ అభ్యర్థి బీరం హర్ష వర్ధన్ రెడ్డి చేతిలో ఓడిపోయారు. హర్షవర్ధన్‌రెడ్డి గెలిచిన తర్వాత బీఆర్ఎస్లో చేర్చుకోవడంలోనూ వీరిద్దరూ కీ రోల్ పోషించారన్న టాక్ ఉంది. జూపల్లి సస్పెన్షన్కు గురి కావడంతో ఉమ్మడి జిల్లాలోని అసమ్మతి నేతలు ఆయనతో టచ్లోకి వచ్చినట్టు తెలుస్తోంది. బీఆర్ఎస్కు రాజీనామా చేసిన వనపర్తి జడ్పీ చైర్పర్సన్ లోక్నాథ్ రెడ్డి, పెద్దమందడి మేఘారెడ్డి, వనపర్తి కిచ్చా రెడ్డితో జూపల్లి అనుచరులు మాట్లాడారని, తమతో కలిసి కాంగ్రెస్ లో చేరనున్నట్లుగా తెలుస్తోంది.

### ఖమ్మంపై పూర్తి స్థాయి ఆధిపత్యం పొంగలేటిదేనా ?

బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసిన తర్వాత పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కొన్ని నియోజకవర్గాలకు తన తరపున అభ్యర్థుల్ని కూడా ఖరారు చేశారు. తాను ఏ పార్టీలోకి వెళ్లినా వారందరికీ టిక్కెట్లు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఇప్పుడు ఆయన కాంగ్రెస్ చేరడంతో రెండు నియోజకవర్గాలు తప్ప..అన్ని నియోజకవర్గాల బాధ్యతలూ ఆయనకే ఇస్తారన్న ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో చేరికలు భారీగా ఉండటం రాజకీయవర్గాలు సహజ పరిణామంగా చెబుతున్నాయి.



## సినీ కార్మికుల ఆరాధ్య దేవుడు

# డాక్టర్ ఎం. ప్రభాకర్ రెడ్డి

**- వల్లభనేని అనిల్ కుమార్**

**విశాలభారతి మణికొండ :** సినీ కార్మికుల ఆరాధ్య దైవం డాక్టర్ ఎం ప్రభాకర్ రెడ్డి అని చిత్రపురి కాలనీ అధ్యక్షుడు వల్లభనేని అనిల్ కుమార్ వెల్లడించారు. శనివారం నాడు మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని చిత్రపురి కాలనీ అధ్యక్షుడు వల్లభనేని అనిల్ కుమార్ ఆధ్వర్యంలో దివంగత నటుడు డాక్టర్ ఎమ్. ప్రభాకర్ రెడ్డి విగ్రహాన్ని చిత్రపురి కాలనీలో అంగరంగవైభవంగా శనివారం ప్రభాకర్ రెడ్డి కుటుంబసభ్యులు సమక్షంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సినీ ప్రముఖులు హాజరయ్యి ప్రభాకర్ రెడ్డికి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి జగదీశ్వర్ రెడ్డి, చేవెళ్ల ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని ఎం .ప్రభాకర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులతో కలిసి చిత్రపురి కాలనీ లో విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సినీ పరిశ్రమ కోసం ఎంతగానో కృషి చేసిన ప్రభాకర్ రెడ్డికి చిత్రపురి కాలనీ వాసులు అంత రుణపడి ఉంటారని తెలిపారు. సినీ పరిశ్రమకు చేసిన త్యాగాలను గుర్తుచేశారు. అనంతరం చిత్రపురి కాలనీ అధ్యక్షుడు వల్లభనేని అనిల్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభాకర్ రెడ్డి కృషి వలనే చిత్రపురి కాలనీలో సినీ కార్మికులకు ఇండ్లు వచ్చాయి అని గుర్తు చేశారు. ఆయన సినీ కార్మికులకు చేసే సేవా కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు ఎంతో సహకరించారు తెలిపారు . ఎం ప్రభాకర్ రెడ్డి సతీమణి లక్ష్మి అమ్మ ప్రోత్సాహం వల్లనే ఆ మహానుభావుడు సినీ కార్మికులకు సేవ చేశారని వెల్లడించారు. ప్రభాకర్ రెడ్డి విగ్రహాన్ని చిత్రపురి కాలనీలో ఏర్పాటు చేస్తామని కుటుంబ సభ్యులకు కోరగా వారు సినీ కార్మికులకు అందరికీ ఇండ్లు వచ్చాకే విగ్రహం పెట్టాలని కుటుంబ సభ్యులు కోరారు. వారి కోరిక మేరకు నేడు విగ్రహావిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేశామని సూచించారు. డాక్టర్ ఎం ప్రభాకర్ రెడ్డి సినీ కార్మికుల కొరకు రాత్రింబవులు తపించే వారు అని గుర్తు చేశారు. కార్మికులకు ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు నిర్మించాలని సంకల్పంతో అప్పటి ముఖ్యమంత్రులను కలిసి కార్మికుల సొంతింటి కల నెరవేర్చారని తెలిపారు. అయన కృషివల్లే చిత్రపురి ఏర్పడిందని అన్నారు. అందుకే ప్రస్తుతం ఉన్న మా కమిటీ ఎమ్. ప్రభాకర్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సినీ ప్రముఖులు , సినీ కార్మికులు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ఏం చేసినా

## జనగర్జనను ఆపలేరు

**మొదటిపేజీ తరువాయి**

చూసి తట్టుకోలేక అధికార పార్టీ అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తోందని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. సభను విఫలం చేయాలని బీఆర్ఎస్ అనుకుంటోందని విమర్శించారు. కానీ జనగర్జనను ఎవరూ అడ్డుకోలేరని స్పష్టం చేశారు. ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు దాదాపు రూ. 2 కోట్లు వెచ్చించి ఆర్టీసీ బస్సులు నమోదు చేయిస్తే.. ముందు ఇస్తానని చెప్పిన ఆర్టీసీ అధికారులు..తరువాత బస్సులు అందుబాటులో లేవని అన్నారని మండిపడ్డారు. ఖమ్మం చుట్టుపక్కల 10 కిలోమీటర్ల మేర చెక్ పోస్టులు ఏర్పాటు చేసి వాహనాలను అడ్డుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. ప్రైవేటు వాహనాలు అద్దెకు తీసుకుంటే.. వాటినీ తనిఖీల పేరుతో అనుమతివ్వడం లేదన్నారు. కార్యకర్తలను, ప్రజలను ఎంత ఆపుదామని అనుకున్న ఆపలేరని తెలిపారు. ఖమ్మం నగరంలో తాగునీటి సరఫరా బంద్ చేశారని, జులై 2న విద్యుత్తు నిలిపి వేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు.

**ప్రజాస్వామ్య బద్ధంగా పోరాటం చేస్తాం...**

పొంగులేటి ప్రధాన అనుచరుడు మువ్వా విజయ్ బాబును చంపేస్తామంటూ వాల్ పోస్టర్లు వేశారని.. గతంలోనూ కార్తీక్ అనే తన అనుచరుడిపై దాడి చేశారన్నారు. సభ జరిగే రోజు ఏ కార్యకర్తపైన దాడి జరిగితే.. తానే స్వయంగా ఘటన స్థలాన్ని చేరుకుని బదులు ఇస్తానని హెచ్చరించారు. సమావేశానికి వచ్చిన ప్రతి కార్యకర్తని కాపాడుకోవడమే తమ ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా పోరాటం చేస్తామని చెప్పారు. రాజ్యం ఎవరి సొత్తు కాదని.. ఎప్పుడూ ఒక్కరే అధికారంలో ఉండరని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నింటికీ బదులిస్తామన్నారు. అధికార పార్టీ తాటాకు చప్పుళ్లకు భయపడే ప్రసక్తే లేదని.. ప్రజల గుండెల్లోంచి పొంగులేటిని, కాంగ్రెస్ పార్టీని ఎవరూ వేరు చేయలేరని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా కాంగ్రెస్ పార్టీని తీసుకువస్తారని ధీమా వ్యక్తం చేశారు.



## మండుతున్న నిత్యాసర వస్తువుల ధరలు

**- కొనలేకపోతున్న సామాన్య ప్రజలు**

**భద్రాచలం విశాలభారతి :**ఏం కొనేటట్లు లేదు ఏం తినేటట్లు లేదు ఈ ధర లిట్ల పెరగబట్టి నాగులో నాగన్న ఈ ధరల మీద మన్ను పోయే నాగులో నాగన్న అన్న పాట గుర్తుకొస్తుంది అంటున్నారు. ప్రజానీకం..మార్కెట్లో మండిపడుతున్న ధరలను చూసి పెంబెలెత్తిపోతున్నారు సామాన్య మధ్యతరగతి ప్రజలు కూరగాయలు నిత్యవసర వస్తువుల ధరలు నింగికంటేలా ఉంటే ఎలా కొనగలమని కన్నీరు మున్నీరవుతున్నారు. కూరగాయల రేట్లు ఇంత భారీగా పెరగటం పట్ల ఆందోళన చెందుతున్నారు.. ఎన్నలేని విధంగా టమోటా 140 కి పెరిగిందని పచ్చిమిరప బెండకాయ 60 కి పైన ఉన్నాయని అన్ని కూరగాయల రేట్లు 61 కిలో పైన ఉంటే ఎలా కొనగలమని సామాన్య మధ్యతర గతి ప్రజలు ఆవేదన చెందుతున్నారు. మార్కెట్ కి వెళ్లాలంటేనే భయమేస్తుందని తినకపోతే చచ్చిపోతామని ఈ ధరలను ఎప్పుడు నియంత్రిస్తారని వారు ప్రశ్నిస్తున్నారు. ప్రజల మీద పడుతున్న భారాన్ని ప్రభుత్వం ఎందుకు గమనించట్లేదని ధరల నియంత్రణకు ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని ప్రజలంటున్నారు. ఇట్లాగే ధరలు పెరుగుతుంటే సామాన్య మధ్య తరగతి ప్రజలు కరువుతో కుటుంబాలు కుదేళ్లు అవుతాయని ఈ ధరల పైన ప్రభుత్వం వెంటనే ఆలోచన చేసి నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరారు. మార్కెట్లో అన్నీ కూరగాయల రేట్లు భారీగా పెరిగాయని కొనబోతే కొరివి అమ్మబోతే అడవి లాగ మారిందని మధ్య దళారుల వల్ల సంక్షోభం ఏర్పడుతుందని రైతుల దగ్గర తక్కువ ధరలకు కొని మార్కెట్లకు వచ్చేసరికి అమాంతంగా రేట్లు పెంచుతున్నారని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మధ్య దళారులను అరికట్టి నేరుగా ప్రభుత్వమే కొనుగోలు చేసి తక్కువ ధరలకు నిత్యవసర వస్తువు లు. లభించే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పెరిగిన ధరలను నియంత్రించాలని. పేదల పైన పడుతున్న ధరల భారాన్ని యుద్ధ ప్రాతిపదికన తగ్గించాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరారు.

## త్వరలో మూసీ బ్రిడ్జ్‌లకు

# శంకుస్థాపన

**హైదరాబాద్ - విశాలభారతి :**

ఓఆర్ఆర్‌పైన మరొక ఇంటర్ ఛేంజ్ మల్లంపేట వద్ద అందుబాటులోకి తీసుకురానున్నట్లు మంత్రి కేటీఆర్ వెల్లడించారు. శనివారం ఉదయం నార్సింగి పోలీస్ స్టేషన్ సమీపంలో రూ.29.50 కోట్ల వ్యయంతో హెచ్ఎండీఏ నిర్మించిన ఇంటర్ చేంజ్‌ను మంత్రి కేటీఆర్, మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీలు మహేందర్ రెడ్డి, శంబిపూర్ రాజు, ఎంపీ రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హెచ్ఎండిఏ ఏర్పాటుచేసిన సభ కార్యక్రమంలో మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ...శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరానికి ఔటర్ రింగ్ రోడ్డు ఓఆర్ఆర్ ఎంతో ఉపయుక్తంగా ఉందని, ఔటర్ చుట్టూ పెరుగుతున్న జనసాంద్రతను దృష్టిలో పెట్టుకుని మౌలిక సదుపాయాలను కల్పిస్తూ మరికొన్ని ఇంటర్ చేంజ్‌లను నిర్మిస్తున్నట్లు మంత్రి తెలిపారు. నార్సింగి ఇంటర్ చేంజ్ తర్వాత త్వరలో ఔటర్‌పై 21వ ఇంటర్ చేంజ్ మల్లంపేట వద్ద అందుబాటులోకి తీసుకురా అన్నట్లు మంత్రి వెల్లడించారు. హైదరాబాద్ నగరం చుట్టూ పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్లను ఫోర్ లైన్ రోడ్లుగా తీర్చిదిద్దాలని సీఎం కేసీఆర్ ఆదేశించారని, సీఎం గారి ఆదేశాల మేరకు ఔటర్ సర్వీస్ రోడ్ల విస్తరణ చేపడతామని మంత్రి కేటీఆర్ చెప్పారు. మెట్రో రైలును బీహెచ్ఈఎల్, ఫార్మాసిటీ, కందుకూరు వరకు పొడిగించాలని సీఎం కేసీఆర్ గారు ఆదేశించారని, ఆ మేరకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు.

**మూసీ బ్రిడ్జ్‌లకు త్వరలో శంకుస్థాపన...**

త్వరలో మూసీపై బ్రిడ్జిల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి కేటీఆర్ వెల్లడించారు. మొత్తం 14 బ్రిడ్జిలలో ఐదు బ్రిడ్జిల నిర్మాణానికి టెండర్ల ప్రక్రియ పూర్తి అయ్యిందని తెలిపారు. మూసిపై సుమారు రూ.10వేల కోట్ల వ్యయంతో 55 కిలోమీటర్ల మేరకు ఎక్స్ ప్రెస్ స్కై వే నిర్మాణ ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నట్లు మంత్రి చెప్పారు. ఇటీవల తన ఢిల్లీ పర్యటనలో హైదరాబాద్ పౌరుల సౌకర్యార్థం మెహదీపట్నం స్కైవాక్ నిర్మాణం కోసం అరఎకరం రక్షణశాఖ స్థలాన్ని ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరామని, ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్ర పర్యటనకు విచ్చేస్తున్న సందర్భంగా మా వినతులపై తీపికబురు అందించాలని మంత్రి కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.



## పాఠశాలలను సందర్శించిన స్టేట్ మానిటరింగ్ అధికారి

**చిట్యాల విశాలభారతి :**చిట్యాల మండలంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రం మండల నోడల్ అధికారి, రీడింగ్ క్యాంపెయిన్ స్టేట్ మానిటరింగ్ టీం అధికారి సిహెచ్ నర్సింగరావు సందర్శించారు. వట్టిమర్తి పెద్దకాపర్తి, వనిపాకల ప్రాథమిక, ఉన్నత పాఠశాలని సందర్శించారు. అనంతరం ఎఫ్ ఎల్ ఎన్,రీడింగ్ క్యాంపెయిన్ లపై ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ మానిటరింగ్ అధికారితో పాటు సి అర్ పి జయకాంత్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 'ఆటలపై దృష్టి సారించాలి'

**తుర్కయంజాల్ విశాల భారతి :**క్రీడలతో మానసిక, శారీరక దృఢత్వం పెంపొందుతుందని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి అన్నారు. తుర్కయంజాల్‌లోని 21వ వార్డు పరిధిలో ఏర్పాటు చేసిన మౌనిక స్పోర్ట్స్ షాపును డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్యతో కలిసి వెంకటరమణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వశక్తితో ఎదిగేందుకు ఆసక్తి చూపుతుండటం అభినందనీయమన్నారు. చిన్నారుల నుంచి ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండే విధంగా స్పోర్ట్స్ ఐటమ్స్‌తో షాపును ఏర్పాటు చేయడం శుభపరిణామమని వెంకటరమణారెడ్డి అన్నారు. టెన్నిస్, స్విమ్మింగ్ వంటి ఆటల వల్ల శారీరక ధృడత్వం



సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కందాడ లక్ష్మారెడ్డి, కౌన్సిలర్ల ఫోరం జిల్లా అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివ కుమార్, సీపీఎం నాయకులు డి.కిషన్, కేవీపీఎస్ రాష్ట్ర నాయకులు ప్రకాశ్‌కారత్, బీఆర్ఎస్ వార్డు అధ్యక్షుడు, ప్రముఖ కళాకారుడు కొంతం యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ గౌడ్ కు ఓ.యూ డాక్టరేట్ ప్రధానం



**నడిగూడెం విశాలభారతి :**మండల కేంద్రంలోని కొల్లు లక్ష్మీనరసింహ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాజనీతి శాస్త్ర అధ్యాపకుడిగా పనిచేస్తున్న కొల్లు శ్రీనివాస్ గౌడ్ కు ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేసింది.డాక్టరేట్ అందుకున్న శ్రీనివాస్ గౌడ్ ను శనివారం కళాశాల అధ్యాపక బృందం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీ లోని ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్స్ కళాశాలలో గల ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ శ్రీ బి. అమరేందర్ రెడ్డి పర్యవేక్షణలో సూర్యాపేట, భువనగిరి మున్సిపాలిటీల లో ఘన వ్యర్థాల నిర్వహణ తీరుపై పరిశోధన చేసి సమర్పించిన సిద్ధాంత గ్రంధాన్ని యూనివర్సిటీ అధికారులు ఆమోదించారు. 2009 సంవత్సరం లో ఇదే విశ్వవిద్యాలయం నుండి ప్రభుత్వ పాలనాశాస్త్రం లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన శ్రీనివాస్ 2010 సంవత్సరం నుండి అధ్యాపకుడిగా తన ప్రస్థానాన్ని మొదలుపెట్టి ప్రస్తుతం నడిగూడెం కళాశాల లో సేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ R R R రిడ్యూస్, రీ యూస్, రీ సైకిల్ పట్ల అవగాహన కలిగి ఉండటంతో పాటు, సరైన వ్యర్థాల నిర్వహణ తో పర్యావరణాన్ని, ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించాల్సిందిగా కొల్లు శ్రీనివాస్ కోరడం జరిగింది.డాక్టరేట్ స్వీకారాన్ని పురస్కరించుకుని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీ జానపాటి క్రిష్ణయ్య, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ మన్నె సోమయ్య, సీనియర్ అసిస్టెంట్ శాంతయ్య తో పాటు అధ్యాపకులు పిచ్చిరెడ్డి, శ్రీధర్, మహేష్, ఈశ్వర్, ఉపేందర్, కృష్ణ, నగేష్, నాగరాజు, వెంకటేశ్వర్ రావు, దనుంజయ,రవి వర్మ, కాటమా రాజు, వీరన్న, మదార్, రజిత, ఆఫీస్ సిబ్బంది తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.



# కలెక్టరేట్ పనుల్లో వేగం పెంచాలి

- ఆర్.అండ్ బి అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావ్

**సూర్యాపేట విశాలభారతి :**నూతన సమీకృత కలెక్టరేట్ పనులలో మరింత వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావ్ సంబంధిత అధికారులు, గుత్తేదార్లను ఆదేశించారు. శనివారం పట్టణంలోని కుడకుడ లో నూతన సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్ తో కలసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుందరికరణలో భాగంగా గ్రీనరి ఎక్కువగా ఉండాలని బయో భూమి కాంట్రాక్టర్ ఫణీంద్రను ఆదేశించారు. కలెక్టరేట్ లోని అన్ని గదులను పరిశీలించి పవర్ సప్లై వివరాలను అడిగి తెలుసుకున్నారు. కాంపౌండ్ వాల్,రోడ్ల పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు.వాటర్ ఫౌంటేన్ పనులు,ఫర్నిచర్ గురించి వాకబు చేసారు. సిబ్బంది నివాస గృహాల పనులలో వేగం పెంచాలని, వర్కర్లను పెంచి అన్ని పనులను సకాలంలో పూర్తి అయ్యేలా చూడాలని త్వరలో సి.యం.చేతుల మీదుగా ప్రారంభించుకునేల సిద్ధం చేసి అందుబాటులో ఉంచాలని ఎక్కడకూడా పనులలో జాప్యం రాకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో యస్.సి. నర్సింహ నాయక్, ఈ ఈ యాకుబ్, గుత్తేదారులు ,సిబ్బంది పాల్గొన్నారు.



# బాబ్లీ ప్రాజెక్ట్ గేట్లను ఎత్తివేత

**బాల్కొండ విశాలభారతి :**గోదావరి నదిపై మహారాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన బాబ్లీ ప్రాజెక్టు గేట్లను శనివారం అధికారులు ఎత్తివేశారు. కేంద్ర జలసంఘం,తెలంగాణ, మహారాష్ట్రకు చెందిన అధికారులు కలిసి గేట్లు పైకి ఎత్తారు.సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ప్రతి ఏడాది జూలై ఒకటో తేదీ నుంచి అక్టోబర్ 28వ తేదీ వరకు బాబ్లీ ప్రాజెక్టు గేట్లు ఎత్తివేస్తున్న విషయం తెలిసిందే.ప్రస్తుతం శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో 90 టీఎంసీలకు గాను 20.068 టీఎంసీల నీరు నిల్వ ఉంది.ప్రస్తుతం ప్రాజెక్టుకు 553 క్యూసెక్కుల వరద ఇన్ఫ్లోగా వస్తుంది. ప్రాజెక్ట్ నుంచి వ్యవసాయానికి నీటి విడుదల జరగడం లేదు.మిషన్ భగీరథ కోసం కరెంటు ఉత్పత్తి కోసం 550 అవుట్ ఫ్లోను కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర జల సంఘం ఈ.ఈ వెంకటేశ్వర్లు,ఎస్.డి.ఈ ప్రజిత్, మహారాష్ట్ర నీటిపారుదల అధికారులు బాబ్లీ ప్రాజెక్టు ఈ.ఈ బన్సోడ్,డి.ఈ.ఈ పొద్దర్,శ్రీరాంసాగర్ ప్రాజెక్టు అధికారులు ఈ.ఈ చక్రపాణి,ఏ.ఈ.ఈ వంశీ పాల్గొన్నారు.





# ఏఐఆర్ఆర్ఎఫ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే సెలబ్రేషన్స్

**తార్నాక - విశాలభారతి :**

ఆల్ ఇండియా రిటైర్డ్ రైల్వే మెన్స్ ఫెడరేషన్ నేతృత్వంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లాలాగూడ లోని సౌత్ సెంట్రల్ రైల్వే సెంట్రల్ హాస్పిటల్ లో శనివారం డాక్టర్స్ డే సెలబ్రేషన్స్ ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిసి టిఓ కిషోర్ బాబు, పి సి ఎండి డాక్టర్ సికే వెంకటేశ్వర్లు, ఎండి డాక్టర్ బి సురేందర్ నాయక్, ఏఐఆర్ఆర్ఎఫ్ ఆల్ ఇండియా అధ్యక్షులు ఎస్ శ్రీధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వృత్తిపరంగా సేవలందిస్తున్న డాక్టర్స్ ను ఘనంగా సన్మానించి సత్కరించి అభినందించి మాట్లాడారు. రోగి ఏ పరిస్థితిలో ఉన్న వైద్యం చేసి బతికించేది డాక్టర్ ఒక్కరేనని అన్నారు. వైద్య వృత్తిని అభ్యసించి వైద్యం చేయడం గొప్ప విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఐఆర్ఆర్ఎఫ్ ప్రతినిధులు కే ఎన్ స్వామి, ఏన్ రాజేంద్ర పాల్, కృష్ణకుమారి, గిరిజ, ట్రెజరర్ ఎన్ఆర్సి రాజు, జోనల్ సెక్రెటరీ యుగంధర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులను సత్కరించుకోవడం మనందరి బాధ్యత

- కెనరీ ద స్కూల్ లో వేడుకగా జాతీయ వైద్యుల దినోత్సవం
- అలరించిన చిన్నారుల నాటిక , నృత్య ప్రదర్శన
- వైద్యులకు సన్మానం







**శేరిలింగంపల్లి- విశాలభారతి :**

వైద్యో నారయణో హరీ అంటారు... అంటే వైద్యుడు దైవంతో సమానమని, ఎలాంటి విపత్తర సమయంలోనైనా ప్రజలకు నిరంతరం అండగా ఉంటున్న వైద్యుల సేవలు అనిర్వచనీయం. అలాంటి వైద్యులను స్మరించుకోవడం, సత్కరించుకోవడం మనందరి బాధ్యత ... జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా కెనరీ ద స్కూల్ వారు పిల్లలకు చిన్నతనం నుండే వైద్యులు చేసే సేవ, గొప్పతనం తెలియజేయడానికి వైద్య వృత్తిలో ఉన్న పలువురు తల్లిదండ్రులను, వారి సేవలకు గాను సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన నాటిక , నృత్య ప్రదర్శన ఎంతో ఆకట్టుకున్నాయి. అలాగే ఎప్పుడైనా, ఎక్కడైనా ట్రాఫిక్ లో ఉన్నా అంబులెన్స్ కు దారి ఇవ్వాలనే నినాదంతో రూపొందించిన (గివ్ అవే టు అంబులెన్స్)అనే ఒక మహత్కర కార్యాన్ని వైద్యులచే ఆవిష్కరింపచేసారు.తరువాత వైద్యులు మాట్లాడుతూ (గివింగ్ ఏ వే టు ద అంబులెన్స్)అనే అంశంపై చొరవ చూపించడం వల్ల ఆపదలో ఉన్న వారికి మేలుచేసేదిగా ఉంటుందని కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు లిడియా క్రిస్టినా వైద్యుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ మేనేజర్, పాఠశాల కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం


**శేరిలింగంపల్లి-విశాలభారతి :**




ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ,"జాతీయ వైద్యుల దినోత్సవం" సంఘ సేవకులు, బిల్డర్ తూనిక రాఘవేంద్రరావు సౌజన్యంతో, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలోని డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ భవనమునంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ బి.సి. రాయ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. తదనంతరం ప్రభుత్వ,ప్రైవేటు హాస్పిటల్స్ లో ఉత్తమ వైద్య సేవలు అందించినటువంటి వైద్యులకు డాక్టర్ బి సి రాయ్ పురస్కారాలు (జ్ఞాపిక, దుశ్శాలువ, పుష్పగుచ్చాలు మరియు పగిడీలు) ఇచ్చి సత్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన అపోలో హాస్పిటల్ కార్డియాలజీ విభాగ అధిపతి డాక్టర్ రథ్,వైస్ ఛాన్సలర్,హైదరాబాదు సెంట్రల్ యూనివర్శిటీ,ఆచార్య బి.జే.రావు లు ఈ సందర్భంగా మాట్లాడుతూ..జులై ఒకటిన మన దేశమంతట జాతీయ వైద్యుల దినోత్సవాన్ని నిర్వహిస్తూ ఉంటారని మనం భూమి మీదకు రావడానికి ముందు డాక్టర్ సహాయం అవసరం ఉంటుందన్నారు. మనం పుట్టి పెరిగి పెద్దయిన తర్వాత కూడా వైద్యుల యొక్క సహాయం అవసరం అవుతూ ఉంటుందని,అందుకే మన పెద్దలు 'వైద్యో నారాయణ హరి' అంటూ ఉంటారన్నారు. సమాజంలో అధ్యాపక వృత్తి తర్వాత కులమత ప్రాంతాలకతీతంగా అందరూ గౌరవించే వృత్తి వైద్య వృత్తి అని అన్నారు.నేడు డాక్టర్ బి సి రాయ్ గారి జన్మదినం, స్వాతంత్ర సమరయోధుడిగా, కలకత్తా మేయర్ గా ఆచార్యులుగా, ఉపకులపతిగా, శాసనసభ్యుడుగా, పశ్చిమబెంగాల్ రెండవ ముఖ్యమంత్రిగా, 14 సంవత్సరాలు విశేషమైన సేవలు అందించినారు. అందుకుగాను పాలనా రంగంలో,వైద్యరంగంలో, విశేషమైన సేవలు అందించినందుకు గాను, ఆయన గౌరవార్థం భారతరత్న బిరుదును ప్రధానం చేయడంతో పాటు, ఆయన పేరిట వైద్యం, రాజకీయాలు, సైన్స్, ఫిలాసఫీ, సాహిత్యం, కళా రంగాలలో అద్భుతమైన సేవలు అందించిన వారికి బీ.సీ. రాయ్ నేషనల్ అవార్డు ప్రదానం చేయించడంతో పాటు, ఆయన జన్మదినం అయిన జులై ఒకటవ తారీకును జాతీయ వైద్యుల దినోత్సవంగా ప్రకటించి, అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం ఒక నినాదంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తుంది. ఈ సంవత్సరం నినాదం ఆరోగ్యవంతమైన దేశాన్ని తయారు చేయడంలో వైద్యులు చేస్తున్న కృషిని అభినందిస్తున్నారు. డాక్టర్ బి సి రాయ్ ఎం ఆర్ సి పి అండ్ ఎఫ్ ఆర్ సి ఎస్ లో కేవలం రెండు సంవత్సరాల మూడు నెలల కాలంలో పూర్తిచేసిన ప్రతిభావంతుడైన విద్యార్థి. డాక్టర్ బి.సి.రాయ్ ముఖ్యమంత్రిగా ఉంటూ కూడా వైద్యవృత్తిని కొనసాగించారు. మహాత్మాగాంధీకి వ్యక్తిగత వైద్యులుగా కూడా పనిచేశారని గుర్తు చేశారు.పశ్చిమ బెంగాల్లో అనేక వైద్య కళాశాలలు, అనేక నర్సింగ్ హోమ్ లు, నర్సింగ్ కళాశాలలు, ఏర్పాటు చేశారన్నారు. సామాన్యుడికి మెరుగైన వైద్యాన్నికి మరియు సౌకర్యాల కల్పన ఏర్పాటు చేయటానికి ఐ.ఎం.ఏ.(ఇండియన్ మెడికల్ అసోసియేషన్) లో కీలకపాత్ర వహించారు. ఎం.సీ.ఐ. (మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా) ఏర్పాటులో ప్రధానపాత్ర పోషించారు డాక్టర్ బి. సి. రాయ్.ఉత్తేజకరమైన చిరస్మరణీయమైన జీవితాన్ని గడిపారు.వైద్యరంగమే సేవారంగం,కాలానుకూలంగా వైద్య వృత్తి వ్యాపారంగా మారిన తర్వాత, వైద్యం పేదవానికి అందనంత ఎత్తుకు ఎదిగిన తరుణంలో, నేటి యువ వైద్యులు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని, రోగి పర్స్ మీద ద్యాస తగ్గించి, పల్స్ మీద దృష్టి సారించాలని అన్నారు. ప్రస్తుతం మానవుని యొక్క జీవనశైలిలో అనేక మార్పులు సంభవిస్తున్నాయి. పర్యావరణలో వస్తున్న పెను మార్పులవల్ల, మానవునికి ఆరోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయి.ఈ మేరకు ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలంటే, కొద్ది పాటి జాగ్రత్తలు మనం తీసుకున్న యెడల మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుంది. ప్రతి ఒక్కరూ నిత్యము శారీరిక వ్యాయామము (యోగా, నడక, ఆసనాలు, ధ్యానం,) విధిగా చేయాలి. సాధ్యమైనంత మేరకు తాజా ఆకుకూరలు, సీజనల్ ఫ్రూట్స్, మిల్క్, మిల్క్ ప్రొడక్ట్స్, తృణధాన్యములు, డ్రై ఫ్రూట్స్, చాపలు, గుడ్లు, పీచుపదార్థం కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. ఆల్కహాల్, పొగాకు, పొగాకు ఉత్పత్తులు, మాదకద్రవ్యాలు, రెడ్ మటన్ వినియోగానికి దూరంగా ఉండాలని, అప్పుడే మన ఆరోగ్యం మన చేతుల్లో ఉంటుందని అన్నారు. ఆరోగ్యం పట్ల ఎటువంటి అశ్రద్ధ చేయకుండా, అనారోగ్యంగా ఉంటే, వెంటనే డాక్టర్ని సంప్రదించి, అతని సూచనలు సలహాలు పాటించి, ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ డాక్టర్స్ ఫోరం కన్వీనర్ డాక్టర్ రవీంద్ర కుమార్, టి.రాఘవేంద్ర రావు, ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు కొండిన్య,నందూరి వెంకటేశ్వరరాజు, విష్ణు ప్రసాద్, జనార్ధన్, పాలం శ్రీను, జి వి రావ్, వాణి సాంబశివరావు, ఉమా చంద్రశేఖర్, బాలన్న, జిల్ మల్లష్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# చివరి శ్వాస వరకూ బిఆర్ఎస్, శేరిలింగంపల్లి ప్రజలతోనే ఉంటా:బండి రమేష్

**శేరిలింగంపల్లి విశాలభారతి :**భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో సిల్వర్ మనీష్ అధ్యక్షతన శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉంది. నన్ను నాయకుడిగా నిలబెట్టింది ఈ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇవాళ నేను ఈ స్థాయిలో ఉన్నాను అంటే దానికి శేరిలింగంపల్లి ప్రజల దీవెనే కారణం.నా తుది శ్వాస వరకూ నేను ఇక్కడే ఉంటా. శేరిలింగంపల్లి ప్రజల కోసం పోరాడుతా అన్నారు.చాలా మంది నాపై దుష్ప్రచారం చేస్తున్నారని శేరిలింగంపల్లి నుంచి టికెట్ రాకపోతేనే నేను పార్టీ మారుతానని ప్రచారం చేస్తున్నారు.అందులో ఎలాంటి నిజం లేదు.నా ప్రాణం పోయే వరకూ నేను బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటాను.కొత్తగా ఏర్పడి రాష్ట్రం అయినప్పటికీ తెలంగాణ ఈ స్థాయిలో ఉందంటే దానికి కారణం కేసీఆర్, కేటీఆర్. సంక్షేమంతో మొదలు పెడితే అభివృద్ధి వరకూ ఏ రాష్ట్రం సాధించలేదని ప్రగతి తెలంగాణ రాష్ట్రం సాధించింది. ఈ క్రెడిట్ ఖచ్చితంగా ముఖ్యమంత్రి కేసీఆర్ గారికే దక్కుతుంది. మంత్రి కేటీఆర్ తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకున్నారు. ఎక్కడో వెనకబడిపోయిన తెలంగాణ ఐటీ ఇండస్ట్రీ ఇవాళ దేశంలో నెంబర్ వన్ పొజిషన్లో ఉంది అంటే అది కేటీఆర్ కృషి వల్లే. తెలంగాణ నుంచి 2 లక్షల ఐటీ ఎగుమతులు ఇతర దేశాలకు వెళ్తున్నాయంటే ఆ క్రెడిట్ కేటీఆర్కు మాత్రమే దక్కుతుంది. కేటీఆర్ స్థానంలో ఏ నాయకుడు ఉన్నా.. ఐటీ రంగానికి ఈ స్థాయి వచ్చేది కాదు. అలాంటి నాయకులు ఉన్న బీఆర్ఎస్ పార్టీని. నన్ను నాయకుడిగా నిలబెట్టిన బీఆర్ఎస్ పార్టీని నేను ఎప్పటికీ వదులుకోను. ఇవాళ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది. రాజకీయాల్లోకి యువత రావడం చాలా ముఖ్యం. దేశానికి దిశానిర్దేశం చేయాల్సింది ఈ యువతే. అలాంటి యూత్ పాలిటిక్స్లో ఉండాలని కోరుకుంటున్న అని అన్నారు.ఈ కార్యక్రమంలో మనీష్ ఆధ్వర్యంలో బండి రమేష్ గారి చేతుల మీదుగా టిఆసీస్ నాథ్ , నందన్ సింగ్ ఠాకూర్, మహేష్, పి రత్నాకర్,శివ, శ్రీను, మహేష్ సాయి డి,సాయి కే పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా మల్లికార్జున శర్మగారు మరియు పార్టీ నాయకులు జి సంగారెడ్డి, నర్సింగరావు, శేఖర్ గౌడ్, తెప్ప బాలరాజు ముదిరాజ్, అంజద్ అమ్ము , కాకర్ల అరుణ, మునాఫ్, సలీం, షరీఫ్ , సత్యారెడ్డి, గౌస్, రవీందర్ మరియు తదితరులు పాల్గొన్నారు .





# ఘనంగా అంతటి నరసింహ గౌడ్ జన్మదిన వేడుకలు

**చిట్యాల విశాలభారతి :**చిట్యాల మండలం వెలిమినేడులో బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి నరసింహ జన్మదిన వేడుకలని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంతటి పారిజాత నరసింహ గౌడ్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చౌటుప్పల్ లో అమ్మానాన్న ఆశ్రమంలో పండ్ల పంపిణీ చేసి 5వేల రూపాయలను విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులకు, మిత్రులకి, శ్రేయోభిలాషులకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ మండల నాయకులు అంశాల శ్రవణ్ కుమార్ గోలి నరేష్, నాయకులు ఉమ్మెత్తలా శివకుమార్ బైకాని స్వామి పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత

**జఫర్ గడ్ విశాలభారతి :**జనగామ జిల్లా జఫర్గడ్ మండల కేంద్రంలోని వడ్డే గూడెంకు చెందిన ఆటో యూనియన్ సభ్యులు బల్లెపు రమేష్ మాతృమూర్తి బల్లెపు ఉపేంద్ర ఇటీవల మృతి చెందారు. శనివారం వారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి అనంతరం వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం ఆర్థిక సహాయంగా అందజేసిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నబోయిన బిక్షపతి,యూత్ కాంగ్రెస్ స్టేషన్ ఘనపూర్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ తాటికాయల రాజేందర్,వార్డ్ మెంబర్ కుక్కల ఎల్లయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు మామిడి సీనయ్య,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఉల్లి శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు అండగా...

**తుర్కయంజాల్ విశాలభారతి :**నిరంతరం పేదల పక్షాన నిలబడుతూ, ప్రజల మన్ననలను అందుకుంటున్న నిఖార్సయిన నాయకుడు డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అని తుర్కయంజాల్ బీఆర్ఎస్ నేతలు అభిప్రాయపడ్డారు. సత్తయ్య జన్మదినం సందర్భంగా తుర్కయంజాల్ ప్రభుత్వ పాఠశాలలో మేతరి శంకర్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం సత్తయ్య కుమారుడు తిలక్, మనవడు నిర్వాణ్ చేతుల మీదుగా విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీసీసీబీ వైస్ చైర్మన్గా రైతుల కోసం నిరంతరం పాటుపడుతూ, రైతుల అభ్యున్నతికై సత్తయ్య కృషి చేస్తున్నారని అభిప్రాయపడ్డారు. కులమతాలకతీతంగా పేదల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న సత్తయ్య ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రమావత్ కల్యాణ్నాయక్, మాజీ సర్పంచ్ చెవుల దశరథ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పుల్లగురం విజయానంద్రెడ్డి, గుండా ధన్రాజ్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కొండూరు వెంకటేశ్, ఉపాధ్యక్షుడు జొన్నాడ సుదర్శన్రెడ్డి, కొంతం యాదిరెడ్డి, కొత్తకుర్మ శ్రీశైలం, కుండె వెంకటేశ్, యూత్ విభాగం నాయకులు చెక్క బబ్లు పాల్గొన్నారు.



## సమస్యల సాధనకై తరలిరండి

**నడిగూడెం విశాలభారతి :** ఇళ్ల స్థలాలను పేదలకు ఇస్తామన్న హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని హామీల హక్కుల సాధనకై ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జులై 3న కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని శనివారం మండలంలో వేణుగోపాలపురం, కరివిరాల, కేశవాపురం గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బెల్లకొండ సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ కోరట్ల శ్రీనివాస్, రేఖ తిరపయ్య, పిచ్చయ్య, వెంకన్న, సంజీవరావు, జీడయ్య, మస్తాన్, భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్4 పరీక్ష

**చిట్యాల విశాలభారతి :** చిట్యాల పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ 4 పరీక్షా పకడ్బందీగా నిర్వహించడం జరిగింది. పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి 144 సెక్షన్ పెట్టడం జరిగింది. చిట్యాల పట్టణంలో నాలుగు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. అందులో పేపర్ 1 కు 960 అభ్యర్థులకు గాను 788 మంది హాజరు కాగా 172 మంది గైర్హాజర్ అయ్యారు 82% హాజరు శాతం నమోదు అయిందని, మధ్యాహ్నం నిర్వహించిన పేపర్ 2కు 960 మంది లబ్ధిదారులకు గాను 780 మంది హాజరు.180 మంది గైర్హాజర్, 81.25% హాజరు శాతం నమోదు అయిందని తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.



## మర్రపు గంగాధర్ కు శుభాకాంక్షలు

**శేరిలింగంపల్లి విశాలభారతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిఆర్ఎస్ చేరికల కమిటీ ఇన్చార్జ్, మియాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ గౌరవ అధ్యక్షుడు మర్రపు గంగాధర్ జన్మదినాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రొఫెసర్ పివై రమేష్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు,కార్యకర్తలతో తరలి వెళ్లి గంగాధర్ ను ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువజన నాయకులు వంశీకృష్ణ జంగం, మల్లేష్, జహీర్ ఖాన్, పాండు, వంశివర్ధన్,వర్ణన్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.



## ఎంఎంఎస్ఎస్ వారి ఆర్థిక సహాయం

**మణుగూరు విశాలభారతి:** మణుగూరు మండలం గుట్టమాల్లారం నివాసి అయినా షేక్ తాజోద్దీన్ కుమారుడు 13 సమత్సరాలు లివర్ ఇన్ఫెక్షన్ తో అనారోగ్యం తో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. విషయం తెలుసుకున్న ముస్లిం మైనారిటీల సంక్షేమ సమితి నాయకులు వారికి వైద్య ఖర్చుల నిమిత్తం 5000/ రూపాయలు ఆర్థిక సహాయం చేసారు. ఈ కార్యక్రమం లో ముస్లిం మైనారిటీల రాష్ట్ర ఉపాధ్యక్షులు సయ్యద్ యకూబ్ అలీ, అశ్వాపురం మండలం అధ్యక్షులు షేక్ సత్తర్ , ఉపాధ్యక్షులు షేక్ అంజాత్ , ఆర్గానిజింగ్ సెక్రటరీ షేక్ అబ్దుల్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో వైద్య వృత్తి ఎంతో పవిత్రమైంది



**సూర్యాపేట - విశాలభారతి :**

సమాజంలో అన్ని వృత్తుల కన్నా వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని లయన్స్ క్లబ్ అధ్యక్షులు దేవి రెడ్డి రవీందర్ రెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని లయన్ సర్వీస్ సెంటర్ లో డాక్టర్స్ డే పురస్కరించుకొని పట్టణంలోని పలువురు డాక్టర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలో వైద్యులు ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నారని,మెడికల్ కాలేజ్ ఏర్పాటుతో పేదప్రజలకు అత్యాధునిక వైద్యం అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. ఆధునిక కాలంలో మారుతున్న జీవన ప్రమాణాలతో మానవులు అనేక వ్యాధుల బారిన పడుతున్నారని,సరైన ఆరోగ్య క్రమశిక్షణ ప్రతి మనిషికి అవసరమని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సిఎం కెసిఆర్ విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్, డాక్టర్ చంద్రశేఖర్ , డాక్టర్ రమేష్ చంద్ర, డాక్టర్ పెద్దిరెడ్డి మహేష్, డాక్టర్ బడుగుల యశ్వంత్, డాక్టర్ శ్రీనివాస రెడ్డి, డాక్టర్ శ్రీధర్ రెడ్డి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సూర్యాపేట కార్యదర్శి రంగు దిలీప్ కుమార్, కోశాధికారి బెజగం ఫణి కుమార్, ఉపాధ్యక్షులు పెద్దిరెడ్డి కళ్యాణ్ కుమార్, భోనగిరి విజయ్ కుమార్, నూకల వెంకటరెడ్డి, కుమ్మరికుంట్ల లింగయ్య, వాంకుడోతు వెంకన్న, ఈగ దయాకర్, తోట శ్యామ్ ప్రసాద్, యాద కిరణ్, యామా రామ్మూర్తి, మీలా వంశీ, మనసాని నాగేశ్వరరావు, పాశం అనంతరాములు, కట్ల యల్లారెడ్డి, మలిగి రెడ్డి క్రష్ణా రెడ్డి, వుప్పల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అనాధలకు అన్ని తానైతానని ఆఖరికి అనాధల్ని మోసం చేసిన కేసీఆర్

- మందకృష్ణ మాదిగ
- మహాజన సోషలిస్టు పార్టీ ఆధ్వర్యంలో అనాధల అరిగోసదీక్ష



**సూర్యాపేట విశాలభారతి :**
స్థానిక సూర్యాపేట జిల్లా కేంద్రం మున్సిపాలిటీ వద్ద మహాజన సోషలిస్టు పార్టీ(MSP )జిల్లా ఇంచార్జ్ యాతాకుల రాజన్న మాదిగ ఆధ్వర్యంలో అనాధల అరిగోస దీక్ష నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మానవత ఉద్యమాల పితామహుడు మహా జననేత మంద కృష్ణ మాదిగ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అనాధ పిల్లలను ఆదుకుంటామని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ హామీలు ఇచ్చి నేటికీ ఎనిమిది సంవత్సరాల ఎనిమిది రోజులు అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు అందుకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా మహాజన సోషలిస్టు పార్టీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అనాధల అరిగోస దీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమ్మానాన్న లు లేని అనాధలకు అన్ని కెసిఆర్ గారు అవుతానని వారికి స్మార్ట్ కార్డులు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య వైద్యం గురుకుల పాఠశాలలు నాలుగు నుంచి ఐదు వేల పెన్షన్, ఇలా హామీలు ఇచ్చి ఈ సమాజంలో ఉండే అన్ని వర్గాలను మోసం చేస్తున్నట్లుగానే ఆఖరికి అనాధలను కూడా మోసం చేసిన నీచమైన చరిత్ర కేసీఆర్ ది అని టిఆర్ఎస్, బిఆర్ఎస్ గా ఎందుకు మారిందోనని తెలంగాణలో అనాధల ఆదుకోలేని బిఆర్ఎస్ బంగారు తెలంగాణ ఎలా సాధిస్తారు అని, ఇలా అనేక మోసాలు చేస్తూ ఆఖరికి అనాధలను కూడా మోసం చేశారని ఎద్దేవా చేశారు. ఇప్పటికీ మహాజన సోషలిస్ట్ పార్టీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో మూడు దఫాలుగా అనాధల కోసం ఉద్యమం కొనసాగుతుందని అనాధలకు అండగా ప్రభుత్వ ప్రతిపక్షాలు నిలబడేంతవరకు మా ఉద్యమం కొనసాగుతుందని మానవీయ కోణంలో జరిగే ఈ మానవతా ఉద్యమానికి సమాజమంతా సపోర్టుగా ఉండాలని,అనాధలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని కేసిఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ దీక్ష కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు ఎర్ర వీరస్వామి,కనుకుంట్ల వెంకన్న, పుట్టల మల్లేష్,పెదమర్తి నాగేశ్వరి, గార కనకయ్య, బొడ్డు విజయ్ కుమార్ ,బొజ్జ వెంకన్న, మామిడి కరుణాకర్, బత్తుల వెంకట రాములు, తాటిపాముల నవీన్, చెరుకుపల్లి సతీష్, గోపి, దాసరి వెంకన్న చింతలచెరువు శంకర్, మిరియాల చిన్ని పాల్వాయి వెంకటేష్, అనాధ పిల్లలు భూమి, స్రవంతి, అనిత నాగరాజు, హరీష్, కవిత, నాగచైతన్య, శ్రీదేవి శ్రీనివాస్ రాజు తదితరులు పాల్గొన్నారు.





# ఎన్ఎంఆర్ యువసేన అందరికీ ఆదర్శంగా నిలవాలి

- బీఆర్ఎస్ నేత నీలం మధు ముదిరాజ్
- ఎన్ఎంఆర్ యువసేన అధ్వర్యంలో విద్యార్థులకు రవాణా సౌకర్యం

**పటాన్ చెరు విశాలభారతి :** ఎన్ఎంఆర్ యువసేన సేవలు అభినందనీయమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. గుమ్మడిదల మండలం మంబాపూర్ నుండి గుమ్మడిదల వరకు పాఠశాల విద్యార్థులకు రవాణా సౌకర్యంలో భాగంగా ఎన్ఎంఆర్ యువసేన అధ్వర్యంలో రెండు ఆటోలను ఏర్పాటు చేశారు. శనివారం ఎన్ఎంఆర్ యువసేన నాయకులు ఆటోలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ముంబాపూర్ నుంచి గుమ్మడిదలకు పాఠశాలకు వెళ్తున్న విద్యార్థులు రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకుని ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు వారి కోసం ఆటోలు ఏర్పాటు చేసి విద్యార్థులకు అండగా నిలిచారని తెలిపారు. యువసేన సభ్యులకు తన సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని చెప్పారు. యువకులు సమాజసేవలో భాగస్వాములు కావాలని కోరారు. ఎన్ఎంఆర్ యువసేన సామాజిక సేవలో అందరికీ ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కంజర్ల శ్రీనివాస్, ఉప సర్పంచ్ దయానంద్, గుమ్మడిదల మండల ఎన్ఎంఆర్ యువసేన నాయకులు గ్యారల మల్లేష్, తుజాల్ పూర్ వీరేశ్, జింక గోపాల్, విష్ణు, ముత్యాలు, అశోక్, దేవునిచెరువు నర్సింలు, నల్లవల్లి సురేష్, దోమడుగు నాగరాజు, శంకర్, ప్రకాశ్, విజయ్, నర్సింలు, శ్రీకాంత్, ప్రశాంత్, నాగరాజు, అరుణ్ మరియు గ్రామ పెద్దలు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ పాలనలో.. ప్రగతి పథంలో తెలంగాణ పరుగులు

- బీఆర్ఎస్ నేత నీలం మధు ముదిరాజ్
- మంత్రి కేటీఆర్ ను కలిసిన యువనేత




**పటాన్ చెరు విశాభారతి :** ముఖ్యమంత్రి కేసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం ప్రగతి పథంలో పరుగులు పెడుతోందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అన్నారు. సంక్షేమం అభివృద్ధిలో దేశంలోని తెలంగాణ అగ్రగామిగా నిలిచిందన్నారు. కోకాపేటలో నిర్మించిన ఎస్టిపి ప్రారంభించేందుకు విచ్చేసిన మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ను నీలం మధు ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్రం సిద్ధించాక 9 ఏండ్లలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అన్ని రంగాల్లో ముందున్నదని, ఇదంతా ముఖ్యమంత్రి కేసీఆర్ వల్లే సాధ్యమైందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారని, దేశంలో అభివృద్ధి, సంక్షేమం అమలు కావాలంటే కేవలం ముఖ్యమంత్రి కెసిఆర్ తోనే సాధ్యమన్నారు. దేశమంతా తెలంగాణ వైపు చూస్తున్నదని, దేశ ప్రజలందరూ ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అమలుతున్న సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా ప్రజలకు అందించాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీని స్థాపించారని నీలం మధు ముదిరాజ్ తెలిపారు.

## పకడ్బందిగా పరీక్షల నిర్వహణ

**సూర్యాపేట- విశాలభారతి :**

జిల్లాలో టిఎస్ పిఎస్ సి గ్రూప్ 4 పరీక్ష ను పకడ్బందిగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావ్ అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 97 కేంద్రాలను ఏర్పాటు చేసి పరీక్షలు రాసే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించడం జరిగిందని అన్నారు. గ్రూప్ 4 పరీక్షకు మొత్తం 30,313 మందికి అభ్యర్థులకు గాను ఉదయం పేపర్ 1 పరీక్షకు 24,977 మంది పరీక్ష రాయగా 82.42 శాతం హాజరు నమోదు అయినట్లు తెలిపారు. అదేవిదంగా మధ్యాహ్నం పేపర్ 2 పరీక్షకు 30,313 మందికి అభ్యర్థులకు గాను 24,894 మంది పరీక్ష రాయగా 82.12 శాతం హాజరు* నమోదు అయినట్లు పేర్కొన్నారు. *పేపర్ 1 లో 5336 మంది, అలాగే పేపర్ 2 లో 5419 మంది గైర్హాజరు అయినట్లు కలెక్టర్ తెలిపారు




# రక్తదానం చేయండి.. పునర్జన్మను ప్రసాదించండి

**- డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్**

**సూర్యాపేట విశాలభారతి :** రక్త దానం ఎంతో మహోత్తరమైన కార్యక్రమమని, ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి పునర్జన్మను ప్రసాదించేదని ప్రముఖ వైద్యులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ అన్నారు. శనివారం నేషనల్ డాక్టర్ డే సందర్భంగా లయన్స్ క్లబ్,ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రక్త దానం చేసి అందరిలో ఉత్సాహాన్ని నింపారు. తలసేమియా వ్యాధిగ్రస్థులకు,రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి రక్తాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నిసార్లు రక్తదానం చేసినా ప్రాణహాని ఉండదని అన్నారు. మనం తీసుకునే ఆహారం ద్వారా రక్తం ఉత్పత్తి అవుతుందని,ప్రతి ఆరు నెలలకు ఒకసారి రక్తం దానం చేయవచ్చని వెల్లడించారు. రక్తం దానం చేసిన వారిలో డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ రమేష్ చంద్ర, డాక్టర్ రాజమోహన్ రెడ్డి, పెద్దిరెడ్డి కళ్యాణ్ లు ఉన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ చంద్రశేఖర్,డాక్టర్ బ్బంది పాల్గొన్నారు.



# ఉద్యోగుల బకాయిలు విడుదలకు కృషి

- తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్ ఎం హుస్సేన్ ముజీబ్..

**హైదరాబాద్,విశాల భారతి:** ఉద్యోగుల బకాయిలను ప్రభుత్వం నుండి త్వరగా విడుదల చేయించేందుకు కృషి చేస్తానని తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్ ఎం హుస్సేన్ ముజీబ్.. అన్నారు. ఈ మేరకు శనివారం నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం కార్యాలయంలో ముజీబ్ ను పెన్షన్ పేమెంట్ యూనిట్ అధ్యక్షుడు రామ్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు రావలసిన పెండింగ్ బిల్లుల జాబితాను ముజీబ్ కు అందజేశారు. అనంతరం ముజీబ్ మాట్లాడుతూ త్వరలోనే రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శిని కలిసి బిల్లులు పాస్ అయ్యే విధంగా కృషి చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమములో జిల్లా కార్యదర్శి విక్రమ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు పి వరద రాజు తదితరులు పాల్గొన్నారు..



# ప్రాణం పోసే వాడు దేవుడైతే ప్రాణాలను నిలబెట్టే వారు వైద్యులు

**విశాలభారతి గండిపేట్ :** ప్రాణం పోసే వాడు దేవుడైతే, ప్రాణాలను నిలబెట్టే వారు వైద్యులు అని ఆర్యన్ స్కూల్ చైర్మన్ మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం మైలార్ దేవులపల్లి డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీలోని ఆర్యన్ స్కూల్ డాక్టర్స్ డే సందర్భంగా విద్యార్థులకు హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... వైద్యులను దేవుళ్లతో సమానంగా పూజిస్తారు. అందుకే వైద్యో నారాయణో హరి అనే సామెత చిరస్థాయిగా నిలిచిందని, అన్ని వృత్తుల కెల్లా వైద్య వృత్తి పవిత్రమైనదని పేర్కొన్నారు. డాక్టర్ల గురించి ఎంత చెప్పినా తక్కువే. వైద్య రంగం అత్యంత కీలకంగా మారిందన్నారు. మారుతున్న పరిస్థితుల దృష్ట్యా కోట్లాది మంది నిత్యం ఏదో ఒక రోగం బారిన పడుతున్నారు. మానవ సమాజం ఎన్నో మార్పులకు లోనవుతూ వచ్చింది. ఇదే క్రమంలో వైద్యం మరింత ఆధునికతను సంతరించుకుందని విద్యార్థులకు సూచించారు. మానవీయ సేవ యొక్క కృషిని గుర్తించుట లక్ష్యంగా ప్రతి సంవత్సరం జూలై 1న జాతీయ వైద్యుల దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మోహన్ దాస్ టిక్కా, డాక్టర్ దిల్ శాహెద్, డాక్టర్ వాసవి, ప్రిన్సిపాల్ సచిన్ జైస్వాల్, ఉపాధ్యాయులు నోముల శివాని, పద్మ పాల్గొన్నారు.



## రాఘవేంద్ర కాలనీలో గడప గడపకు బీజేపి

**పటాన్ చెరు విశాలభారతి :** అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో శనివారం బీజేపి అధ్వర్యంలో గడప గడపకు బీజేపి కార్యక్రమం నిర్వహించారు. కాలనీలోని 170 ,171 బూతులో ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వ పథకాల కరపత్రాలను పంపిణీ చేసి, పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు అంకగళ్ళ సహదేవ్, కౌన్సిలర్ పద్మావతి గోపి, మండల నాయకులు నాగప్ప, టౌన్ అధ్యక్షుడు రాజారెడ్డి, ప్రశాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ మాధవరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన జనసైనికులు

**శేరిలింగంపల్లి విశాలభారతి :** వైద్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి జనసేన కోఆర్డినేటర్ డాక్టర్ మాధవ రెడ్డికి శనివారం జనసైనికులు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా డాక్టర్ మాధవరెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యులు పునర్జన్మని ఇస్తారన్నారు.వైద్యం అంటే వృత్తిగా కాకుండా మనుషుల్ని బ్రతికించే ఒక మహాశక్తిగా ప్రజలకు సేవలు అందిస్తున్న వైద్యులను దేవుడిగా భావించే సంస్కృతి మనది. వైద్యో నారాయణో హరి అనే మాటను పెద్దలు ఎప్పుడూ చెబుతూ ఉంటారు. ఆరోగ్యపరమైన సమస్యలతో వచ్చిన వారికి స్వస్థత కలిగించి రోగులు వారి కుటుంబీకుల ముఖాన చిరునవ్వులు చూసి సంతోషించే వైద్యులు ఎందరో ఉన్నారని కరోనా విపత్కర పరిస్థితుల్లో ఎంతో తేగింపుతో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వైద్యసేవలు అందించిన వైద్యులందరికీ జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా శేరిలింగంపల్లి జనసేన పార్టీ తరపున శుభాకాంక్షలు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కళ్యాణ్ చక్రవర్తి, నాయక్, దుర్గ ప్రసాద్ , హరి, రాజేష్ నాయక్, శ్రవణ్ కుమార్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# పసుపు రైతులకు గడ్డుకాలం..

**నిజామాబాద్ బ్యూరో విశాల భారతి :** వచ్చేసింది. రాజకీయ నాయకులు ఇచ్చిన హామీ పసుపబోర్డు మాట అటకెక్కించడంతో వచ్చినకాడికి అమ్మేసుకుంటున్నారు. స్పైస్ బోర్డు పేరిట రీజరల్ ఆఫీసు ఏర్పాటు చేసి చేతులు దులుపు కున్న అర్వింద్.ఆ తర్వాత పసుపుబోర్డు ఊసెత్తలేదు. దీంతో వచ్చిన ధరకు పసుపు రైతులు అమ్మేసుకున్నారు. ట్రేడర్లు ఇదే మంచి అవకాశమని కొని కోల్డ్ స్టోరేజీల్లో నిలువపరుచుకున్నారు. ఆరువేలకు మించి క్వింటాలుకు రాలేదు. చేసిన శ్రమ మట్టిపాల య్యింది. ఇలా దాదాపు తొంభైశాతం పసుపును అమ్మేసుకున్నారు. ఇప్పుడు ధర ఎనిమిది వేలకు పెరిగింది.దీన్ని బీజేపీ శ్రేణులు తమ ఘనతే అనే రీతిలో కూడా ప్రచారం చేసుకోవడం గమనార్హం.అసలు విషయం ఏమిటంటే.. మహారాష్ట్రలో ఈసారి క్వాలిటీ పసుపు రాలేదు. దిగుబడి తగ్గింది. దీనికి తోడు మన దగ్గర వర్షాభావ పరిస్థితులు స్టార్టింగ్‌లో ఏర్పడ్డాయి. సీజన్ లేటుగా స్టార్ట్ అయ్యింది. విస్తీర్ణం తగ్గింది. దాదాపు ప్రతీ సీజన్‌లో 45వేల ఎకరాల్లో పసుపును సాగు చేసేవారు కానీ.. వర్షాలు లేటుగా రావడంతో దాదాపు పదివేల ఎకరాల వరకు పసుపు తగ్గిపోయింది. ఈ పంట వేయలేదు. దీంతో మార్కెట్లో చివరి నిమిషంలో రేటు పెరిగిపోయింది. ఎనిమిది వేలు.. ఆపైగా వచ్చింది. కానీ ఇది రైతులకు మేలు చేసేదేం కాదు.. ట్రేడర్లు పసుపును తక్కువ ధరకు కొనుగోలు చేసి కోల్ట్ స్టోరేజీల్లో బ్లాక్ చేసేసుకున్నారు. దీంతో వ్యాపారుల పంట పండింది. కష్టపడి సాగు చేసిన రైతు నిండా మునిగాడు.



# కాంగ్రెస్, బీజేపీ వల్ల పేదలకు ఒరిగిందేమీ లేదు

- పచ్చగున్న తెలంగాణ మీద బీజేపీ విషం
- చిమ్ముతుంది.కాంగ్రెస్ కుట్రలు చేస్తోంది
- ఎవరెన్ని సర్కస్ ఫీట్లు వేసిన బిఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ గెలుపు ఖాయం
- కేసిఆర్ నాయకత్వమే దేశానికి,రాష్ట్రానికి శ్రీరామ రక్ష
- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

**బాల్కొండ విశాలభారతి :** పేదలు,రైతులు రెండు కండ్లుగా కేసిఆర్ పాలన సాగుతోందని రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు. కేసిఆర్ జనరంజక పాలన,బాల్కొండ నియోజకవర్గంలో జరుగుతున్న అబివృద్ధికి ఆకర్షితులై బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ కు చెందిన నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు తీగల సంతోష్ అతని అనుచరులు హైదరాబాద్ లో శనివారం రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి మంత్రి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బాల్కొండ నియోజకవర్గాన్ని ముఖ్యమంత్రి కేసిఆర్ దయతో అన్ని విధాల అభివృద్ధి చేసుకున్నామని మంత్రి అన్నారు.సాగునీటి రంగంలో వచ్చిన విప్లవాత్మకమైన మార్పులు,మౌళిక సదుపాయాల కల్పన, మెరుగైన వైద్య సేవలు,బి.టి రోడ్లు,గ్రామాల్లో సి.సి రోడ్లు,సంక్షేమ పథకాలతో బాల్కొండ నియోజకవర్గం సుభిక్షం అయిందన్నారు.బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని చెప్పారు.సిఎం కేసిఆర్ పాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని,ప్రపంచ స్థాయి ప్రశంసలు అందుతున్నాయని,అన్ని రంగాల్లో తెలంగాణ నెంబర్ వన్ గా ఎదిగిందన్నారు.రోజు రోజుకు దేశ వ్యాప్తంగా తెలంగాణ మోడల్ అభివృద్ధి కావాలనే డిమాండ్ పెరుగుతోందన్నారు.అబ్ కి బార్ కిసాన్ సర్కార్ అంటూ దేశ మార్పు కోసం బయలుదేరిన కేసిఆర్ ప్రజల్లోంచి విశేష మద్దతు లభిస్తోందని తెలిపారు.50 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ వల్ల 10 ఏళ్లుగా పాలిస్తున్న బీజేపీ వల్ల పేదలకు ఒరిగిందేమీ లేదన్నారు.కేసిఆర్ నాయకత్వంలో పచ్చగున్న తెలంగాణ మీద బీజేపీ విషం చిమ్ముతుందని, కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని మండిపడ్డారు.ఎవరెన్ని సర్కస్ ఫీట్లు వేసిన బిఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ గెలుపు ఖాయమని తేల్చి చెప్పారు.ఏది ఏమైనా కేసిఆర్ నాయకత్వమే దేశానికి,రాష్ట్రానికి శ్రీరామ రక్ష అని మంత్రి వేముల పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ మండల జడ్పీటిసి బద్ధం రవి,ఎంపిపి శివలింగు శ్రీనివాస్,మండల పార్టీ అధ్యక్షుడు కల్లెడ ఏలియా,ఉపాధ్యక్షుడు సుభాష్, సుంకెట్ సర్పంచ్ కదారి శ్రీనివాస్,ఉప సర్పంచ్ పృథ్వీ,గ్రామ శాఖ అధ్యక్షుడు కె. పరమేష్,బిఆర్ఎస్ నాయకులు సందీప్,పిట్ల సత్యం,మాజి ఎంపిటిసి నవీన్,కదారి రవి,ఆరిఫ్,సుంకేట్ వార్డు సభ్యుడు ఓంకార్,సొసైటీ వైస్ చైర్మన్ చిరంజీవి,కే. చిన్న రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులపై దాడులకు ప్రభుత్వానిదే బాధ్యత...

- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్..



**హైదరాబాద్,విశాల భారతి:** న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు.ఎల్బీనగర్‌లో న్యాయవాదుల రక్షణ చట్టంపై జరిగిన అవగాహన సదస్సుకు ముఖ్యఅతిగా హాజరై మాట్లాడారు. మంథనిలో న్యాయవాదులైన వామన్ రావు దంపతులను పట్టపగలే కొందరు దుండగులు మరణాయుధాలతో నడిరోడ్డుపై హత్య చేసినా హంతకులను శిక్షించడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు.కేసీఆర్ పాలనలో చట్టబద్ధ పాలన కొనసాగడం లేదన్న ఆయన ముఖ్యమంత్రి ఆటవిక పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. న్యాయవాదులు హత్య గావించబడిన,భౌతిక దాడులకు గురైనా కేసీఆర్ మౌనంగా ఉండడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. బీఎస్పీ అధికారంలోకి వచ్చిన వెంటనే డాక్టర్లకు రక్షణ చట్టం ఉన్నట్లే,న్యాయవాదులకు కూడా ప్రత్యేక రక్షణ చట్టాన్ని తెస్తామని హామీ ఇచ్చారు. 41(A) సిఆర్పీసి చట్టాన్ని పోలీసులు నిర్వీర్యం చేస్తున్నారన్న ఆయన తక్షణమే దాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాదుల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకరావాలని డిమాండ్ చేశారు. లేదంటే బీఎస్పీ అధికారంలోకి వచ్చిన వెంటనే న్యాయవాదులపై రాజకీయ నాయకుల ఒత్తిడి లేకుండా ఉండే చట్టాలను తీసుకువస్తామని హామీ ఇచ్చారు. బహుజన రాజ్యంలో యువ న్యాయవాదులకు రూ.5 లక్షల నుంచి 10 లక్షల వరకూ ఆర్థిక సహాయం అందజేస్తామని తెలిపారు.ఆధిపత్య పాలకులు రాజ్యాంగం,చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించడం లేదన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే చిరుమర్తి
- వైద్యరంగం అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం
- ఆరోగ్య సంరక్షణ కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**చిట్యాల విశాలభారతి :** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు లో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఆరోగ్య సంరక్షణ కేంద్రం (హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్) నిర్మాణ పనులకు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ఆరోగ్యానికి పెద్దపీట వేశారని ముఖ్యంగా ప్రతి నియోజక వర్గంలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయడం జరుగుతుంది. వైద్యరంగ అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పక్క రాష్ట్రాలలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోక తెలంగాణను రోల్ మోడల్ తీసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు. ముఖ్యంగా దేశంలో ఏ రాష్ట్రం ప్రవేశపెట్టని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. ప్రతిపక్షాలు అభివృద్ధిని చూసి ఓర్వలేక కల్లబొల్లి మాటలు చెబుతూ కాలం గడుపుతున్నారని ఏద్దేవా చేశారు. సీట్ల కోసం కొట్లాడుకునే కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రాన్ని పాలించే అర్హత లేదన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఎన్నో సంక్షేమ కార్యక్రమాలతో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కి అండగా ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, మున్సిపల్ కమిషనర్ మందడి రామ దుర్గారెడ్డి, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ,జిట్టా పద్మా బొందయ్య, వైద్యాధికారి డా. సత్య నరేష్, నాయకులు పొన్నం లక్ష్మయ్య, జిట్ట చంద్రకాంత్, పోలేపల్లి సత్యనారాయణ, జగిని బిక్షం రెడ్డి,శిలా సత్యనారాయణ, కోనేటి ఎల్లయ్య, మూబిన్, చిత్రగంటి ప్రవీణ్, ఎఎన్ఎం లు సరోజ, స్వప్న, ఆశా వర్కర్లు పలువురు ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం ఖాయం

- జ్ఞానేశ్వర్ ముదిరాజ్



**గండిపేట్ విశాలభారతి :** కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం ఖాయమని టిపిసిసి ప్రధాన కార్యదర్శి బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. శనివారం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ సాయి బాలాజీ నగర్, లీఫ్ డమ్ విల్లాస్, సంఘం సిటీ మరియు భవాని నగర్ సాయి బాబా కాలనీలో పులపల్లి కృష్ణారెడ్డి అధ్వర్యంలో హాథ్ సే హాథ్ జోడో యాత్ర నిర్వహించగా ఈ కార్యక్రమానికి టీపిసిసి ప్రధాన కార్యదర్శి బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని హాత్ సే హాత్ యాత్ర ద్వారా ఇంటింటికి తిరుగుతూ ప్రతి మనిషిని కలిసి ప్రజా సమస్యలు తెలుసుకునే ధ్యేయంతో యాత్ర కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్క గ్రామంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టబోయే పథకాలను వివరిస్తూ యాత్ర సాగుతుందని, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలందరిని మోసం చేశాయని ఆరోపించారు. అధిక ధరలు పెంచి పేద ప్రజల నడ్డివిరుస్తున్నాయని, ఈ ప్రజావ్యతరేక ప్రభుత్వాలు అని ఆయన ధ్వజమెత్తారు. ఆ మోసాలను ప్రజలకు వివరించి, రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీ హామీలను హాత్ సే హాత్ జోడో యాత్ర ద్వారా ప్రజలోకి తీసుకొని వెళ్లాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వానికి రాష్ట్రంలో 2 సార్లు అవకాశం ఇచ్చారు ఒక్కసారి కాంగ్రెస్ పార్టీ కి మద్దతు ఇవ్వమని ప్రజల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు డి నవీన్, తలారి ప్రేమ్ కుమార్, అంకం శ్రీనివాస్, బొగాల శ్రీనివాస్, కొరివి గణేష్, లక్ష్మణ్, సంజీవ్ రెడ్డి, టీంకురెడ్డి, సంగారెడ్డి, సుధాకర్, రవి కాంత్, విష్ణు, శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పార్టీ సారథులు నిమిత్త మాత్రులు





- పెద్దగా ప్రాధాన్యత లేకుండా పోయిన జిల్లా అధ్యక్ష పదవులు...
- అధిష్టానమూ అంతగా పట్టించుకోదు...ఎమ్మెల్యేలూ అంతే...
- తమ నియోజకవర్గాలకే పరిమితం
- బీజేపీ అధ్యక్షుడు బస్వా పరిస్థితి మరీ దారుణం

**నిజామాబాద్ బ్యూరో విశాల భారతి :** జిల్లా పార్టీ అధ్యక్ష పదవి అంటే ఓ మంత్రికి ఉండే బిల్డప్ ఆ రోజుల్లో. అన్ని నియోజకవర్గాలను, ఎమ్మెల్యేలను సమన్వయ పరుచుకుని, పార్టీ గెలుపులో అతను ఎంతో కీలకం. అభ్యర్థుల ఎంపిక, టికెట్ల పంపిణీ లాంటి కీలకమైన బాధ్యతలూ అధిష్టానం అతన్ని కాదనకుండా ముందుకు పోయేది కాదు. పార్టీ అధ్యక్షుడు కచ్చితంగా ఎమ్మెల్యే అయ్యే చాన్సులు లేకపోలేదు. కానీ ఇప్పుడు ఆ ఆఫర్లు లేవు. గుర్తింపు లేదు. కనీసం మర్యాదా లేదు. కేవలం వారు ఉత్సవ విగ్రహాలు. నిమిత్తమాత్రులు. కుర్చీకి పరిమితమైన రథ సారథులు. ఎప్పుడైనా చుక్కతెగిపడ్డట్టు జిల్లా కార్యాయలంలో ప్రెస్‌మీట్లుపెడితే ప్రత్యక్షమయ్యే శాల్తీలు. ఇదీ నేటి పరిస్థితి. ఇందూరు జిల్లాలో జిల్లా అధ్యక్ష పదవులు అలంకరిస్తున్న లీడర్ల పరిస్థితి ఇలాగే ఉంది. మొదట అధికారపార్టీ విషయాకొద్దాం. ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి జిల్లా అధ్యక్ష పదవిని ఇచ్చేశారు. ఆర్మూర్‌లోనే తీరిక లేకుండా తిరిగే జీవన్‌రెడ్డికి ఈ మధ్య సీఎం కేసీఆర్ మహారాష్ట్ర బాధ్యతలు అప్పగించారు. అక్కడ నుంచి నేతలను పట్టుకొచ్చి పార్టీలో చేర్పించే పనిలో మొన్నటి వరకు బిజీబిజీగా ఉండే జీవన్. ఇప్పుడు ఎన్నికల సమయం కదా.

ఇక నియోజకవర్గంలో తిష్ట వేశాడు. బీఆరెస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఇప్పటి వరకు ఆయన పెట్టింది ఒకట్రెండు ప్రెస్‌మీట్లు మాత్రమే. ఆ తర్వాత అదెప్పుడూ బోసిపోయే ఉంది. పార్టీ అనుబంధ సంఘాలను కూడా నియమించకపోవడంతో జిల్లాలోనే కాదు అంతటా పార్టీ పదవులు లేక నాయకత్వ లేమి కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. అధికార పార్టీ కార్యాలయం

అంటే ఎట్లా ఉండాలె... ఏదో ఒక ప్రెస్‌మీట్‌.. ప్రోగ్రాంతో సందడి సందడిగా ఉండాలె. కానీ ఇది బోసి పోయి కనిపిస్తుంది. ఎందుకంటే జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే కాబట్టి. టికెట్ మళ్లీ వస్తుందా..? వస్తే గెలుస్తానా..? ఇతర పార్టీల నుంచి నేతలను ఎలా రాబట్టాలే.. పార్టీలో చేరికలు ఎలా చేపించాలె...?? ఇప్పుడు జీవన్‌రెడ్డి ఇదే బిజీలో ఉన్నాడు. ఇక ఏ నియోజకవర్గం ఎటు పోతే తనకెందుకు..? ఏ ఎమ్మెల్యే ఏం చేస్తే తనకెందుకు..?? టికెట్లు ఇచ్చేది అధిష్టానం. తననేమైనా సంప్రదించేదుందా..? అంత పెద్దాయన చలవ. ఆయన నిర్ణయమే శిరోధార్యం.జిల్లా మంత్రి ప్రశాంత్‌రెడ్డినే నియోజకవర్గాల ప్రోగ్రాంలకు పిలవని సంప్రదాయం ఇక్కడ ఉంది. ఇక జిల్లా అధ్యక్షుడిని ఎవరు పిలుస్తారు. అందుకే ఎవరి పరిధికి వారు పరిమితమై పనిచేస్తూ పోతున్నారు. బీజేపీ విషయానికొస్తే.... బస్వా లక్ష్మి నర్సయ్య.. బీఆరెస్ అర్బన్ టికెట్ ఆశించి భంగపడి కోపంతో బీజేపీలో చేరాడు.జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చారు. ఆయన టార్గెట్ బీజేపీ నుంచి అర్బన్ కు పోటీ చేయాలని. కానీ ఇక్కడ అంతా అర్వింద్ చెప్పిందే వేదం. అర్వింద్‌తో గ్యాప్ పెంచుకున్నాడు. అర్వింద్ ధన్‌పాల్‌ను ఎంకరేజ్ చేస్తున్నారు. ధన్‌పాల్ ఇంటింటికి తిరుగుతున్నాడు. బస్వా ఏమీ చేయలేక సొంత పార్టీలోనే అసమ్మతి పోరు సాగిస్తున్నారు. కానీ ఎక్కువ రోజులు అక్కడ మనుగడ లేదని అతనికీ అర్థమయిపోయింది. వేరేపార్టీ పిలవదు. పిలిచినా పదవులిచ్చే హామీలేమి ఇవ్వదు. అందుకే అతని రాజకీయ భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది.ప్రెస్‌మీట్లలో కూర్చుని ఫోటోలకు ఫోజులి చ్చుడు తప్పితే ఏ ప్రోగ్రాంకు పోడు. అర్వింద్ పిలవడు. మాజీ అధ్యక్షుడు పల్లె గంగారెడ్డి మాత్రం పోతాడు. అతన్న అర్వింద్ వెంట తిప్పుకుంటున్నాడు. ఇక కాంగ్రెస్‌లో మానాల మోహన్‌రెడ్డి తన బాల్కొండ చుట్టూ చక్కర్లు కొడుతున్నాడు. పెద్దాయన, మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి నెత్తిమీద పార్టీ బాధ్యతలు, అభ్యర్థుల ఎంపిక విషయాలను రుద్దుతున్నది అధిష్టానం. దీంతో తనకెందుకు తలనొప్పి..తనకు బాల్కొండ టికెట్ కనుక ఇస్తే అదే మహద్భాగ్యం అనే రీతిలో మొన్నటి దాకా తన నియోజకవర్గం చుట్టే తిరిగుతూ అప్పుడప్పుడు కాంగ్రెస్ భవన్‌లో దర్శనమిస్తూ తనూ అధ్యక్షుడినే అని చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నాడు



## సింగరేణి రైల్వే కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు చెల్లించాలి

**మణుగూరు విశాలభారతి :** సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న సింగరేణి రైల్వే కాంట్రాక్ట్ కార్మికులకు ఆయా పనులను బట్టి స్కిల్డ్, మరియు హైస్కిల్డ్ వర్కర్లుగా గుర్తించాలని కోరుతూ ఐఎఫ్ టియు ఆధ్వర్యంలో సింగరేణి రైల్వే కాంట్రాక్ట్ కార్మికులు మణుగూరు ఏరియా ఏజీఎం సివిల్ ధనసిరి వెంకటేశ్వర్లు కి వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల అధ్యక్షులు అంగోత్ మంగీలాల్ మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న సింగరేణి రైల్వే కాంటాక్ట్ కార్మికులను ఆయా పనులను బట్టి స్కిల్డ్ మరియు హై స్కిల్డ్ వేతన కార్మికులుగా గుర్తించాలని కోరుతున్నామన్నారు, సింగరేణి రైల్వే కాంట్రాక్ట్ కార్మికులు రైలు రవాణా మార్గం భద్రత విషయంలో దక్షిణ మధ్య రైల్వే కి అనుసంధానంగా కీలకమైన బాధ్యతలు నిర్వహిస్తూ రైల్వే ట్రాక్ బాగోగులు చూసుకుంటున్న గ్యాంగ్ మెన్స్, లైన్ మెన్స్, రైల్వే లైన్ విధులు నిర్వహించే మేట్స్ వీరు సింగరేణి లో తెలంగాణ వ్యాప్తంగా 250 పైచిలుకు కాంట్రాక్ట్ కార్మికులు తక్కువ వేతనలతో సింగరేణి బొగ్గు రవాణా రైల్వే మార్గంపై దేశ సరిహద్దులలో సైనికుల వలె కాపలా తో కూడిన నిర్వహణ పనులు చేస్తున్నారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి రైల్వే కాంట్రాక్ట్ కార్మికులు జి నాగేశ్వరరావు, కే గురుమూర్తి కె వీరాజు, వి శంకర్, రామకృష్ణ, జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఛలో ఖమ్మం 'జన గర్జన' పోస్టర్ ఆవిష్కరణ

**దేవరుప్పుల విశాలభారతి :** నేడు ఖమ్మం జిల్లాలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా ఆయన అధ్వర్యంలో జరిగే భారీ బహిరంగ సభ తెలంగాణ జన గర్జన సభ' లో ఏఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ' సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న 'హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి' కి మద్దతుగా పాలకుర్తి నియోజక వర్గం,దేవరుప్పుల మండలం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు భారీగా తరలిరావాలని దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ దేవరుప్పుల మండలంలోని ప్రధాన రహదారిలో ఛలో ఖమ్మం జన ఘర్జన పోస్టర్ ను ఆవిష్కరించారు. జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్,ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్యా సజ్జన్,మైనారిటీ సెల్ అధ్యక్షుడు మహ్మద్ షబ్బీర్,యూత్ అధ్యక్షుడు బోనగిరి యాకస్వామి,కామారెడ్డి గూడెం ఎంపిటిసి జాకీర్,సీనియర్ నాయకులు మహ్మద్ రసూల్,యూత్ నాయకులు అనిల్, కిషన్ పాల్గొన్నారు.




# పోడు పట్టాలతో గిరిజన జీవితాలలో వెలుగులు

- పోడు పట్టాలు రైతుబంధుతో గిరిజనులకు డబుల్ ధమాకా

**మణుగూరు విశాలభారతి :** మణుగూరు మండలం లోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం కేసీఆర్ ఎన్నో సంవత్సరాల కలను పోడు పట్టాల పంపిణీతో సీఎం కేసీఆర్ గిరిజనుల జీవితాలలో వెలుగులు నింపుతున్న నేపథ్యంలో గిరిజనుల తరపున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు కృతజ్ఞతలు తెలుపుతూ, పార్టీ ముఖ్య నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి, శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ . తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత గిరిజనులకు శాశ్వత భూ యజమానులుగా హక్కు కల్పించాలని గొప్ప ఉద్దేశంతో సీఎం కేసీఆర్ పోడు పట్టాలు పంపిణీ చేయడం జరిగింది అన్నారు.
గిరిజనుల జీవితాలను బాగు చేయాలనే సదుద్దేశంతో ఈ మహా యజ్ఞం చేపట్టి విజయం సాధిస్తున్నారు అన్నారు, శుక్రవారం నాడు భద్రాద్రి జిల్లాలో మొత్తం 50595, పోడు రైతులకు గాను 1,51,195 ఎకరాలకు భూ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు అన్నారు. హక్కు పత్రాలు ఇవ్వడమే కాకుండా పెట్టుబడికి రైతుబంధు ద్వారా నగదును కూడా చెల్లించడం జరుగుతుంది అన్నారు. గిరిజన గుడాలు తండాలలో 350 కోట్లతో త్రీ ఫేస్ విద్యుత్ సౌకర్యాన్ని కల్పించామన్నారు.75 ఏళ్లలో సాధ్యం కానీ అభివృద్ధి కేవలం 9 ఏళ్లలోనే సాధ్యం చేసి చూపించిన ఘనుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. గిరిజనుల గుండెల్లో సీఎం కేసీఆర్ నిలుస్తారని చెప్పారు.
అడవి భూములు నమ్ముకుని జీవిస్తున్న పూడూ రైతులకు సీఎం కేసీఆర్ హక్కు పత్రాలు ఇవ్వడం ఇక్కడ ప్రజల అదృష్టం అన్నారు తెలంగాణ ప్రజలు సీఎం కేసీఆర్ ని ఆశీర్వదించి మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని ఆయన కోరారు.

# దుర్మార్గపు చర్యలు పనికిరావు

- నీతిగా ప్రజా క్షేత్రంలో ఎదుర్కోవాలి
- మరోసారి భావోద్వేగానికి గురైన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి
- నా కూతురిని అడ్డుపెట్టుకుని గెలవాలనుకోవడం అధర్మం అంటూ ఫైర్



**జనగామ విశాలభారతి :** జనగామ ఎమ్మెల్యే మరోసారి భావోద్వేగానికి గురైయ్యారు. నీతిగా ప్రజాక్షేత్రంలో ఎదుర్కోవాలే తప్ప.. తన కుమార్తె, అల్లుడుని ప్రేరేపించడం మంచిది కాదని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి మండిపడ్డారు. రాజ్యాంగ బద్ధంగా తన బిడ్డను ఏమనలేక హైకోర్టును ఆశ్రయించారని తెలిపారు. శనివారం జనగామ జిల్లా కేంద్రంలో తెలంగాణ డయాగ్నోస్టిక్ సెంటర్లోని నూతనంగా ఏర్పాటు చేసిన 134 వైద్య పరీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అమాయకురాలైన తన కుమార్తెను అడ్డుపెట్టుకుని, అల్లుడిని ప్రేరేపించడం మంచిది కాదని అన్నారు. కష్టపడి జీవిస్తున్న తన బిడ్డను మూర్ఖులు రోడ్డుపాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 'నా బిడ్డను రోడ్డుపాలు చేస్తున్న వారిని భగవంతుడు క్షమించడు, నా కుమార్తెను, అల్లుడుని ప్రేరిపించడం మంచిది కాదు. ప్రజాక్షేత్రంలో నన్ను ఎదుర్కోలేక ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారు. రాజ్యాంగ బద్ధంగా నా బిడ్డను ఏమనలేక హైకోర్టును ఆశ్రయించాను. కష్టపడి పని చేసుకుని జీవనం సాగిస్తున్న నా కుమార్తెను అడ్డుపెట్టుకుని నాపై గెలవాలనుకోడం అధర్మం. స్థలం విషయంలో నా బిడ్డను కొందరు నాయకులు తప్పుదోవ పట్టిస్తున్నారు' అని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

**అసలేం జరిగిందంటే..**
ఎమ్మెల్యే కుమార్తె తుల్జా భవానీ రెడ్డి తన సంతకాన్ని.. తండ్రి ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఫోర్జరీ చేశారని ఉప్పల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలోనే సిద్దిపేట జిల్లా చేర్యాలలో తన పేరిట ఉన్న భూమిని ఆయన పేరు మీదకు మార్చుకున్నారని పేర్కొన్నారు. ఇదే అంశంపై ముత్తిరెడ్డి స్పందించి వివరణ ఇచ్చారు. చేర్యాలలో 1200 గజాల భూమి తన కుమార్తె పేరు పైనే ఉందని.. ఎలాంటి ఫోర్జరీ చేయలేదని ఆయన పేర్కొన్నారు. తన కుమార్తెని రాజకీయ ప్రత్యర్థులు తప్పుదోవ పట్టించారని ధ్వజమెత్తారు. ఆమె చేస్తున్న ఆరోపణల్లో నిజంలేదని తెల్చి చెప్పారు. తమ కుటుంబ సమస్యను ప్రత్యర్థులు పావుగా ఉపయోగించుకుంటున్నారని విమర్శించారు.
ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి.. తన కుమార్తె, అల్లుడు ఆయన కార్యక్రమాలు అడ్డుకుంటున్నారని హైకోర్టులో పిటిషన్ వేశారు. జూన్ 22న పోలీస్‌స్టేషన్‌లో వారిపై ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు పట్టించుకోవడం లేదని ఆయన పిటిషన్‌లో పేర్కొన్నారు.



# త్రాగునీరు సమస్యను పట్టించుకోరా..

**- సిపిఐ పేరాల శీను**

**బూర్గంపాడు విశాలభారతి :** బూర్గంపాడు మండలం సారపాక మేజర్ పంచాయతీలో గత నాలుగు రోజులుగా తాగడానికి మంచినీళ్లు రాక రాజీవ్ నగర్ ఒడియా క్యాంప్,గాంధీ నగర్ ,భాస్కర్ నగర్, విజయనగర్, బసవపు క్యాంప్ ,కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు అని సిపిఐ పార్టీ జిల్లా అధ్యక్షుడు,మాజీ ఉపసర్పంచ్ పేలాల శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న ప్రాంతం సారపాక అని ఎండ తీవ్రతతో అల్లాడిపోతున్న ప్రజలు దాహం దాహం అంటున్నారు.. కానీ త్రాగునీరు రాక నాలుగు రోజులు అవుతున్న అధికారులకి చలనం లేదు అని. ఈ సారపాక గ్రామ పంచాయతీలో ఆదాయం వచ్చే పనులు తప్ప ప్రజలకు ఉపయోగపడే పనులేమీ పట్టించుకోవడం లేదని అన్నారు. పంచాయతీకి ప్రత్యేక అధికారులుగా జిల్లా స్థాయి వారు ఉండటం గమనహారం కానీ. పనులు మాత్రం శూన్యం సోనియమని ప్రజలు అంటున్నారు మరి ఇంకా ఎన్ని రోజులకు మంచినీళ్లు వస్తాయని ప్రశ్నించారు. ఈ నిర్లక్ష్యానికి కారణం ఎవరని అధికారులు స్పందించి వెంటనే త్రాగునీరు వచ్చేలా చేయాలని ఆయన అన్నారు.



# విద్యార్థులకు మెట్రో గుడ్ న్యూస్

## జూలై 1 నుంచి పాస్..

**హైదరాబాద్ విశాలభారతి :** విద్యార్థులకు హైదరాబాద్ మెట్రో శుభవార్త చెప్పింది. ఇకపై మెట్రోలో కూడా స్టూడెంట్ పాస్ ప్రవేశపెడుతున్నామని, జూలై 1 నుంచే ఈ పాస్ అమలులోకి వచ్చిందని ప్రకటించింది. మెట్రో రైల్ సూపర్ సేవర్ స్టూడెంట్ పాస్2023 పేరుతో తీసుకొని వస్తున్న ఈ పాస్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. విద్యార్థులు త్వరగా స్కూల్స్, కాలేజీలకు చేరుకొని.. తిరిగి ఇంటికి తిరిగి రావడానికి మెట్రో రైలు సేవలను ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. మెట్రో స్టూడెంట్ పాస్ పొందేందుకు 1998 ఏప్రిల్ 1 తర్వాత పుట్టిన వారందరూ అర్హులే అని తెలిపారు. ఈ ఆఫర్ కింద విద్యార్థులు 20 ట్రిప్పులకు మాత్రమే చెల్లించి.. అన్ని ఫేర్ జోన్లలో 30 ట్రిప్పుల వరకు ఉచితంగా ప్రయాణించే అవకాశం ఉంటుందని ఎన్వీఎస్ రెడ్డి పేర్కొన్నారు. కాగా, మెట్రో స్టూడెంట్ పాస్ కోసం.. విద్యార్థులు తప్పనిసరిగా బ్రాండెడ్ స్మార్ట్ కార్డు కొనుగోలు చేయాలని సూచించారు. ఒక విద్యార్థికి ఒక స్మార్ట్ కార్డు మాత్రమే జారీ చేస్తామని.. కొనుగోలు చేసిన దగ్గర నుంచి 30 రోజుల పాటు చెల్లుతుందని మెట్రో ఎండీ చెప్పారు. స్టూడెంట్స్ ఈ బ్రాండ్ న్యూ మెట్రో కార్డును ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ్య ఎంపిక చేసిన మెట్రో స్టేషన్లలో కొనుగోలు చేయవచ్చు. రెడ్ లైన్‌లో జేఎన్‌టీయూ కాలేజ్, ఎస్ఆర్ నగర్, అమీర్‌పేట, దిల్‌సుఖ్‌నగర్, విక్టోరియా మెమోరియల్ స్టేషన్లలో.. గ్రీన్ లైన్‌లో నారాయణగూడ స్టేషన్‌లో.. బ్లూ లైన్‌లో నాగోల్, పరేడ్ గ్రౌండ్స్, బేగంపేట, రాయదుర్గం మెట్రో స్టేషన్లలో ఈ స్మార్ట్ కార్డులు అందుబాటులో ఉంటాయి. ఈ స్టూడెంట్ పాస్ ఆఫర్ 1 జూలై 2023 నుంచి 21 మార్చి 2024 వరకు 9 నెలల పాటు మాత్రమే అందుబాటులో ఉంటుందని ఎన్వీఎస్ రెడ్డి చెప్పారు.



# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలి

- పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్

**మహబూబాబాద్ విశాలభారతి :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ అన్నారు. శనివారం గార్ల లో ఆయన మాట్లాడుతూ... విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 3850 కోట్ల స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీఎంబర్స్మెంట్ విడుదల చేయాలన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ బడులు ప్రారంభమై నెల గడుస్తా ఉన్న ఇంతవరకు పాఠ్య పుస్తకాలు అందలేదని , పాఠ్యపుస్తకాలు లేకుండా పాఠాలు ఎలా బోధిస్తారని, విద్యార్థులకు మెరుగైన విద్య ఎలా అందిస్తారని అన్నారు. అదేవిధంగా విద్యార్థులకు రెండు జతలు యూనిఫామ్ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ కలాం, గణేష్, మహేందర్, ప్రవీణ్, జగదీష్, పాల్గొన్నారు.



# 100 పథకాలు రద్దు చేసిన జగన్

- మేం పవర్ లోకి వస్తే తీసుకొస్తాం
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్

**విశాలభారతి ఆంధ్రప్రదేశ్:** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర 143వ రోజు సర్వేపల్లి నియోజకవర్గంలో కొనసాగింది. ఈ సందర్భంగా ముత్తుకూరులో ఏర్పాటు చేసిన సభలో లోకేశ్ మాట్లాడారు. "కోర్టు దొంగ కాకాణి.. ఎమ్మెల్యేలను నాపైకి పంపిస్తున్నాడు. సైకో జగన్ పోలీసులను మొదట నాపైకి పంపించాడు.. ఆ తర్వాత కోడి గుడ్లు వేయించాడు. మన వాళ్లు ఆమ్లెట్‌లు వేసి పంపించారు. ఊరుకో సత్యనాదెళ్లను తయారు చేస్తానని చెబుతున్న జగన్ ఊరుకో అనంతబాబును తయారు చేస్తున్నాడు.
రాష్ట్రాన్ని గంజాయి వ్యాపారంతో నింపాడు. సైకో జగన్‌కు బిల్డప్ తప్ప ఏమీ లేదు. పన్నులతో ప్రజలపై బాదుడే బాదుడు. దేశ చరిత్రలో 100 పథకాలను రద్దు చేసిన ముఖ్యమంత్రి జగన్. జాబ్ క్యాలెండర్ లేదు.. మెగా డీఎస్సీ లేదు. వచ్చేది టీడీపీ ప్రభుత్వం.. సంక్షేమ పథకాలు అమలు చేస్తాం. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెడితే పగులగొట్టండి. ఈ ప్రభుత్వం మైనార్టీలను వేధించింది. ఎమ్మెల్యే అనిల్‌కు సీటు లేదని చెప్పడంతో ఫ్రస్టేషన్‌తో ఏదేదో మాట్లాడుతున్నాడని నారా లోకేశ్ విమర్శించారు.
మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ "సంస్కారం లేని కాకాణి పోటీగా పోస్టర్లు వేయించారు. పోలీసులకు పౌరుషం లేదు. దమ్ముంటే రైతుల కోసం ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి ఒక్క జీవో తీసుకురా. అక్రమ కేసులు పెట్టించావు.. దమ్ముంటే అరెస్టు చేయించు. అన్నదాతలు ఉన్న ఆంధ్ర రాష్ట్రాన్ని అరాచకంగా మార్చాడు మీ ముఖ్యమంత్రి" అని సోమిరెడ్డి ధ్వజమెత్తారు.



# కార్మిక ద్రోహి రాజిరెడ్డి తన పద్ధతి మార్చుకోవాలి

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న**

**పాలకుర్తి విశాలభారతి :**
వామపక్ష కార్మిక వర్గ ఐక్యతకు విఘాతం కలిగిస్తూ గొడవలు సృష్టిస్తున్న మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి తన పద్ధతి మార్చుకోవాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న మండిపడ్డారు.శనివారం పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో సిఐటియు హమాలీల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎండి మైబు అధ్యక్షత వహించగా వారు పాల్గొని మాట్లాడుతూ" 40 సంవత్సరాలుగా జనగాం షాప్ అండ్ గ్రీన్. మార్కెట్ హమాలి యూనియన్ (సిఐటియు )అను బంధంతో ఉందని అన్నారు. దీని వ్యవస్థాపక అధ్యక్షులుగా ఆకుల పెంటయ్య స్థాపించిన ఈ యూనియన్ లో రాజిరెడ్డి చేరి స్వార్థ ప్రయోజనాల కోసం హమాలీ కార్మికులకు మాయమాటలు చెప్పి తన వైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నాడని అన్నారు. సిపిఎం నుండి వెళ్ళిపోయి రాజకీయ పార్టీలు మారినంత మాత్రాన జండా గద్దెలు ఎలా మారతాయి అని ప్రశ్నించారు. అమరుడు ఆకుల పెంటయ్య స్మారక స్థూపం వద్ద నూతనంగా నిర్మించిన సిఐటియు జెండా గద్దెపై ఉన్న సిఐటియు జెండాను తొలగించడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికే మార్కెట్ అమాలి కార్మికులు సగం మంది సీఐటీలో చేరగా జీర్ణించుకోలేక పోతున్నారని. ఇప్పటికైనా రాజారెడ్డి నీతిమాలిన రాజకీయాల మానుకోవాలని హితవు పలికారు. లేదంటే ప్రజాక్షేత్రంలో చరిత్ర హీనులుగా మిగిలిపోతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అంబటి సోమయ్య షేరు సోమయ్య షేరు సమ్మయ్య ఎండి అబ్బాస్ గుంశ ఆంజనేయులు ఈరెంటి నాగన్న పరమేష్ యాకన్న పాల్గొన్నారు.

# పేదవాడికి సెంటు భూమి పంచని అసమర్ధ ప్రభుత్వం




**మహబూబాబాద్ విశాల భారతి :** తెలంగాణ రాష్ట్రం సిద్ధించి తొమ్మిది సంవత్సరాలు పూర్తయి దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న పేదవాడికి సెంటు భూమిని పంచని అసమర్ధ ప్రభుత్వంగా నిలిచిందని సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి ధ్వజమెత్తారు. సిపిఐ ఆధ్వర్యంలో కురవి శివారు 188 సర్వే నెంబర్ లో పేదలు వేసిన గుడిసెలను సందర్శించి ఈ సందర్భంగా బి విజయ సారథి మాట్లాడుతూ ఇండ్ల స్థలాల కోసం రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో జరుగుతున్న భూ పోరాటానికి వేలాది మంది ప్రజలు తరలి రావడానికి ప్రధాన కారణం రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్రూమ్ ఇస్తానని వాగ్దానం చేసి నేటికీ ఆ వాగ్దానం నెరవేర్చకుండా కనీసం ఉండడానికి ఇల్లు జాగా కూడా ఇవ్వకుండా ప్రజలను మోసం చేసిన విధానం వలన పేదవాడికి నిలువ నీడ లేకుండా వందలాది కుటుంబాలు ఉన్నాయ దానితో సెంటు జాగా కోసం ప్రజలు పెద్ద ఎత్తున తరలి ఎర్రజెండా ఆధ్వర్యంలో భూ పోరాటాలు కొనసాగిస్తున్నారని ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు అందజేయాలని డిమాండ్ చేశారు. అధికార బలంతో భూ పోరాటాలు అణచివేస్తామని అహంకారపూరిత విధానాన్ని విడనాడాలని పేదల పట్ల తన చిత్తశుద్ధిని చాటుకోవాలని భూమి సాధించేవరకు సిపిఐ వారికి అండగా ఉంటుందని హెచ్చరించారు.
ప్రభుత్వ భూమి లేని చోట ప్రైవేటు భూములను కొనుగోలు చేసి ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు .
ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పోగుల శ్రీనివాస్ గౌడ్ కర్ణం రాజన్న బుర్ర సమ్మయ్య కన్నె వెంకన్న తురక రమేష్ బుడమ వెంకన్న దూది కట్ల సారయ్య దొంతు రామ్మూర్తి బసవ కొమరయ్య కొనతం సత్యం బొల్లం ఉప్పలయ్య కృష్ణ కర్ణం ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.




# ఓఆర్ఆర్ ప్రాజెక్టు బాధితులకు మెట్రో ప్లాట్ల పంపిణీ

**శంషాబాద్ ఆర్ అండ్ ఆర్ లేఔట్‌లో 28 ప్లాట్లు పత్రాలు అందజేసిన ఎల్ఏఓ విక్టర్**

హైదరాబాద్ విశాలభారతి :
ఓఅర్అర్ ప్రాజెక్టు నిర్మాణంలో భూసేకరణ కింద భూములు కోల్పోయిన కుటుంబాలకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ ఆధారిటీ 28 స్థలాలు లాటరీ పద్ధతిలో కేటాయించింది. హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ ప్రాజెక్ట్ ఓఆర్ఆర్ ప్రాజెక్ట్ స్పెషల్ ఆఫీసర్ వి.విక్టర్, తహశీల్దార్ ఎం.బి క్షపతి ఆధ్వర్యంలో శనివారం నానక్‌రామ్‌గూడాలోని హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ కార్యాలయంలో 28 మందికి ప్లాట్లను కేటాయించి వాటి పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ గ్రామం పరిధిలోని సర్వేనెంబర్ 626/1 లో ఆర్ అండ్ ఆర్ కోసం అభివృద్ధి చేసిన లే అవుట్ లో 28 మంది లబ్ధిదారులకు శనివారం లాటరీ పద్ధతిన ప్లాట్లను కేటాయించారు. వారికి ధ్రువీకరణ పత్రాలను కూడా అందజేశారు.




# ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం ప్రారంభోత్సవంలో రసాభాస

**చిట్యాల విశాలభారతి :** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు లో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం శంకుస్థాపన సమయంలో రసా బాస మొదలైంది. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంకుస్థాపన చేసే సమయంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్ చిట్యాల భాగ్యనగర్ వెంచర్ లో ప్రభుత్వానికి ఇచ్చినటువంటి 10% భూమి ఆన్యాక్రాంతం జరిగిందని దీనిపై పూర్తి విచారణ చేయాలని పట్టుబట్టడంతో కొద్దిసేపు గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. మున్సిపల్ చైర్మన్ వెంకట్ రెడ్డి పై దేవదాస్ ఆరోపణలు చేయడంతో స్పందించిన మున్సిపల్ చైర్మన్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నావని అనడంతో తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది.

# ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర 8వ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



**నూతనకల్ విశాలభారతి :**ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) ఆధ్వర్యంలో నూతనకల్ మండల కేంద్రంలో ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర 8వ.మహాసభల పోస్టర్ ఆవిష్కరణ చేశారు. పివైఎల్ సూర్యాపేట మాజీ జిల్లా అధ్యక్షులు దేశోజు మధు పాల్గొని మాట్లాడుతూ యువత శక్తి యుక్తుల్ని నిర్వీర్య పరిచి ప్రలోభాలకు గురిచేసి కేంద్ర, రాష్ట్ర పాలకవర్గాలు తప్పుదారి పట్టిస్తున్నారు. సంవత్సరానికి కోటి ఉద్యోగాలని వాగ్దానం చేసిన ప్రభుత్వం మొఖం చాటేసిందన్నారు. యువత పల్లెలు వదిలి పట్టణాలకు వెళితే పనులు లేక ఉద్యోగాలు లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న ఒక్క ఉద్యోగం కూడా భర్తీ చేయలేదు అని ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కిఎన్నికలు వచ్చినప్పుడల్లా ఉద్యోగాల నోటిఫికేషన్ అని ప్రకటిస్తు నిరుద్యోగులను మోసం చేస్తుందని పేర్కొన్నారు.
ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరుద్యోగ యువతీ, యువకులు పోరాటాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గత పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్తు కార్యాచరణను మహాసభల్లో నిర్ణయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ నాయకులు బోలగాని రమేష్, ముండ్ల మల్లయ్య,మున్న నాగమల్లు,పులుసు మహేందర్, సందీప్, శ్రీకాంత్, చింటూ పాల్గొన్నారు.

విశాల భారతి Real Talk

ఆదివారం, హైదరాబాద్
02 జూలై 2023

రియల్ టాక్

చారిత్రక నగరం రూపం మారుతుంది. ఆధునిక పోకడలు, విదేశీ తరహా మౌలిక వసతులు, వినూత్న నిర్మాణాలు, అంతర్జాతీయ స్థాయి సంస్థల రాకతో నగరం గొంగళి పురుగు నుంచి సీతాకోక చిలుకలా రంగులు పరుచుకుంటున్నది. ఓవైపు ట్రాఫిక్ రహిత ఎక్స్ ప్రెస్ వే, అండర్ పాస్‌ల నిర్మాణంతో నగరానికి నయా మౌలిక వసతులు అందుబాటులోకి వస్తుంటే... అంతర్జాతీయ స్థాయి భవన నిర్మాణ శైలితో హైదరాబాద్ పాష్ లుక్‌ను సంతరించుకుంటున్నది. విదేశాల్లో అత్యంత ప్రాచుర్యంలో ఉన్న హైరైజ్ కల్చర్ నగరానికి వినూత్న సొబగులను అద్దుతున్నాయి. దేశంలోనే అత్యధిక స్కై స్క్రాపర్ నిర్మాణాలను కలిగిన మహానగరాల జాబితాలో హైదరాబాద్ రెండో స్థానంలో నిలిచింది. పుష్కలమైన ల్యాండ్ బ్యాంక్ ఉన్నా... విస్తరిస్తున్న విదేశీ కల్చర్ నిర్మాణాలతో హైటెక్ నగరం ఆకాశ హర్మ్యాలకు అడ్డాగా మారిపోతుంది.
గడిచిన ఐదారేళ్లుగా నగరంలో హైరైజ్ ట్రెండ్ పీక్ స్థాయికి చేరుకున్నది. వెస్ట్ సిటీలోని శివారు ప్రాంతాలకే పరిమితమైన ఆకాశహర్మ్యాలు సిటీ నలువైపులా విస్తరిస్తున్నాయి. చారిత్రక నగరం నడిబొడ్డున్న కూడా పదుల సంఖ్యలో ఎత్తైన భవనాల నిర్మాణాలు జోరందుకోగా, వర్టికల్ ల్యాండ్ స్కేప్ నగరాల్లో హైదరాబాద్ సరికొత్త రికార్డులను నమోదు చేస్తుందని ఇటీవల వెల్లడైన సీబీఆర్ఈ అధ్యయనంలో వెల్లడైంది. దేశంలో అత్యధికంగా ఎత్తైన భవన నిర్మాణాలు ఉన్న నగరాల జాబితాను రూపొందించారు. ఇందులో హైదరాబాద్ రెండో స్థానంలో... దక్షిణ రాష్ట్రాల్లో అగ్రస్థానంలో నిలిచింది. దీంతో దేశంలోనే స్కై స్క్రాపర్ నిర్మాణాల్లో హైదరాబాద్ హవా కొనసాగుతున్నది.



# హైరైజ్ భవనాల అడ్డా...

# హైటెక్ నగరం

## స్కై స్క్రాపర్ నిర్మాణంలో హైదరాబాద్ దూకుడు

## దేశవ్యాప్తంగా రెండో స్థానంలో చారిత్రక నగరం

### దేశంలోనే రెండో స్థానం...

ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ సంస్థ సీబీఆర్ఈ రూపొందించిన స్కై ఈజ్ ద లిమిట్: రైజ్ ఆఫ్ టాల్ బిల్డింగ్స్ ఇన్ ఇండియా నివేదిక ప్రకారం దేశవ్యాప్తంగా అత్యధికంగా ముంబై నగరంలో ఉండగా, ఆ తర్వాతి స్థానంలో 8శాతం వాటాతో హైదరాబాద్ రెండో స్థానంలో నిలిచింది. ఈ జాబితాలో బెంగళూరు, చెన్నయ్ నగరాలు కూడా 1 శాతం వాటాతో గ్లోబల్ సిటీ హైదరాద్ కంటే వెనకబడి ఉన్నాయి. 150 మీటర్ల కంటే ఎత్తైన భవనాల జాబితాను రూపొందించి ఆయా నగరాల్లో ఉన్న స్కై స్క్రాపర్లు, వాటి విస్తీర్ణం, నగరాల అభివృద్ధిలో వాటి ప్రభావం వంటి అంశాలపై సీబీఆర్ఈ అధ్యయనం చేసింది. దీని ద్వారా రియల్ ఎస్టేట్ రంగానికి హైరైజ్ భవనాల ప్రాధాన్యతను వెల్లడించింది. ఇతర నగరాలలో, కోల్‌కతా, నోయిడా భారతదేశంలోని ఎత్తైన భవనాలలో వరుసగా ఏడు శాతం, 5 శాతం మేర ఉన్నాయి.



### సిటీ నలుదిశల హై'రైజ్'....

రెండేళ్ల కాలంలో సిటీ నలుమూలాల ఆకాశ హర్మ్యాలు విస్తరిస్తున్నాయి. ముఖ్యంగా ఈస్ట్ సిటీని లక్ష్యంగా చేసుకుని పదుల సంఖ్యలో ప్రాజెక్టులు రానున్నాయి. ఉప్పల్ నుంచి మొదలుకుంటే ఎల్బీ నగర్ వరకు ఉన్న ప్రధాన కేంద్రంగా అందుబాటులోకి వస్తున్నాయి. ఇప్పటికే సౌతిండియాలోనే అతిపెద్ద హైరైజ్ గేటెడ్ కమ్యూనిటీని నిర్మించే ఉద్దేశ్యంతో వాసవి గ్రూప్ సరికొత్త చకచక నిర్మాణ పనులు చేపడుతుంది. ఇందులో అత్యధికంగా రెసిడెన్షియల్ ప్రాజెక్టులు రానున్నాయి. దీంతోపాటు ఉప్పల్ కేంద్రంగా పదుల సంఖ్యలో సుమారుగా మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో కమర్షియల్ ప్రాజెక్టులు నిర్మాణ దశలో ఉన్నాయి. దీనికితోడు తెలంగాణ ప్రభుత్వం నగరంలో జనసాంద్రతను వికేంద్రీకృతం చేసేలా, నగరం నలువైపులా రవాణా సదుపాయాలను మెరుగుపరచడంతో అన్ని వైపులా భవన నిర్మాణ రంగం ఊపందుకోగా, హైరైజ్ లూ విస్తరిస్తున్నాయి.

### అంతర్జాతీయంగా వర్టికల్ గ్రోత్...

దేశంతోపాటు సౌత్ ఈస్ట్ ఆసియా, మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా దేశాల్లో వర్టికల్ గ్రోత్ కనిపిస్తుంది. ఏటా హైరైజ్ భవనాల నిర్మాణం జరుగుతూనే ఉన్నాయి. పెరుగుతున్న భూముల ధరలు, తగ్గిపోతున్న ల్యాండ్ బ్యాంక్, విస్తరిస్తున్న జనాభాకు సొంతింటి నిర్మాణాల కోసం వర్టికల్ ప్రాజెక్టులకు ప్రాధాన్యతనిస్తున్నారు. ఇటీవల కాలంలో హైరైజ్ భవనాలను కొనుగోలు చేసేందుకు ఎక్కువ మంది మొగ్గుచూపడం, ఈ ప్రాజెక్టులకు ఏటా ప్రాధాన్యత మరింత పెరుగుతుందని రియల్ వర్గాలు భావిస్తున్నాయి. ఇక హైదరాబాద్ నగరం వరకు గమనిస్తే ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ నిబంధనల్లో ఎలాంటి పరిమితులు లేకపోవడంతో కూడా తక్కువ మొత్తంలో ఎత్తైన అంతస్తులను నిర్మించడానికి కారణాలు చెబుతున్నారు.



### వెస్ట్ సిటీయే ప్రధాన కేంద్రం...

హైరైజ్ భవనాలకు వెస్ట్ సిటీయే ప్రధాన కేంద్రంగా మారింది. గత కొంత కాలంగా సిటీ నలువైపులా కంటే ఈ ప్రాంతంలోనే అభివృద్ధి కేంద్రీకృతమైంది. దీనికితోడు బడా ఐటీ, ఐటీయేతర కంపెనీలన్నీ వెస్ట్ సిటీకే ప్రాధాన్యతనిచ్చాయి. దీంతో అత్యంత ఖరీదైన ప్రాంతాల్లో ఒకటిగా లిచింది. దీంతో గత కొంత కాలంగా హైరైజ్ లగ్జరీయస్ ప్రాజెక్టులను వెస్ట్ సిటీని లక్ష్యంగా డెవలపర్లు అందుబాటులోకి తీసుకువస్తున్నారు. ఇప్పటికే 25కు పైగా 150 మీటర్లకు కంటే ఎత్తైన భవనాలు ఉండగా... రానున్న ఐదేళ్లలో స్కై స్క్రాపర్ల సంఖ్య రెండింతలు కానుంది. లోధా బెల్లెజ్జా,ఎస్ఏఎస్ క్రౌన్, మై హోమ్ 99, పౌలోమి పలాజో, మై స్కేప్ యూ హైదరాబాద్‌తో, రాజపుష్ప, వాసవి గ్రూప్, అర్బన్ రైజ్, సుమధుర వంటి నిర్మాణ సంస్థలు రెసిడెన్షియల్, కమర్షియల్ ప్రాజెక్టులను అందుబాటులోకి తీసుకురానున్నాయి.


# నైపుణాభివృద్ధికి వేదికగా క్రెడాయ్ కార్యాలయం





- నానక్ రాం గూడలో క్రెడాయ్ తెలంగాణ నూతన కార్యాలయం
- ప్రారంభించిన మంత్రి కేటీఆర్

హైదరాబాద్‌విశాల భారతి : హైదరాబాద్ కేంద్రంగా విస్తరిస్తున్న రియల్ వ్యాపారానికి అనుగుణంగా వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు నూతన కార్యాలయాన్ని వినియోగించేందుకు క్రెడాయ్ తెలంగాణ కృషి చేయనుంది. ఈమేరకు ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని నానక్ రాంగూడ క్రెడాయ్ తెలంగాణ నూతన కార్యాలయాన్ని మంత్రులు కేటీఆర్, ప్రశాంత్ రెడ్డితోపాటు క్రెడాయ్ ప్రతినిధులు భారీగా పాల్గొని అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు క్రెడాయ్ ప్రతినిధులు మాట్లాడుతూ... నూతన కార్యాలయంలో అత్యాధునిక వసతులు, అన్ని జిల్లాల చాప్టర్లకు ప్రత్యేక క్యాబీన్లతో నిర్మించినట్లుగా తెలిపారు. దీంతోపాటు అత్యాధునిక శిక్షణ, సమావేశ ప్రాంగణాలు, క్రెడాయ్ సభ్యులకు సాంకేతిక, మార్కెటింగ్ వర్క్ ఫోర్స్‌కు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకునే ప్రధాన కేంద్రంగా నూతన కార్యాలయం మారుతుందన్నారు.
ఈ సందర్భంగా క్రెడాయ్ తెలంగాణ ఛైర్మన్ రాంచంద్రా రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తెలంగాణ రియల్ రంగంలో దూసుకుపోతుందన్నారు. దీనికితోడు అంతర్జాతీయ పెట్టుబడులకు హైదరాబాద్ గమ్యస్థానంగా మారడంతో రియల్ ఎస్టేట్ రంగం మరింత అభివృద్ధి చెందిందన్నారు. హైటెక్ నగరం తరహాలో రాష్ట్రంలో ఉన్న టైర్ - 2 నగరాల్లోనూ ఐటీ, ఇతర పారిశ్రామిక విధానాలను అమలు చేయడంతో ఉపాధి అవకాశాలు పెరిగి విస్తృతంగా రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందుతుంది. అయితే పెరుగుతున్న రియల్ ఎస్టేట్ రంగం డిమాండ్‌కు అనుగుణంగా జిల్లా స్థాయి ఛాప్టర్లకు నైపుణ్యాలను పెంపొందించేలా క్రెడాయ్ సభ్యులకు శిక్షణనిచ్చేందుకు నూతన కార్యాలయం ఎంతగానో సహకరిస్తుందన్నారు. ఓఆర్ఆర్‌కు సమీపంలో ఏర్పాటు చేయడం ద్వారా తెలంగాణ నలుమూలాల నుంచి వచ్చే క్రెడాయ్ సభ్యులు మరింత వేగంగా చేరుకునే వెసులుబాటు ఉండేలా ఇక్కడ క్రెడాయ్ తెలంగాణ కార్యాలయాన్ని ఏర్పాటు చేశామని




తెలిపారు. క్రెడాయ్ తెలంగాణ ప్రెసిడెంట్ డి. మురళీకృష్ణా రెడ్డి మాట్లాడుతూ "జిల్లాలను కలుపుతూ ప్రాంతీయ రింగ్ రోడ్‌ను అభివృద్ధి జరుగుతున్న నేపథ్యంలో... పారిశ్రామిక కారిడార్లు అత్యంత కీలకంగా మారాయి. భవిష్యత్తులో నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించేలా ఎస్ఆర్డీపీ ప్రాజెక్టుతో మెరుగైన రవాణా సదుపాయాలు ఏర్పడ్డాయి. మరో దశాబ్ధ కాలం పాటు హైదరాబాద్‌తోపాటు జిల్లాల వ్యాప్తంగా రియల్ వ్యాపారం విస్తరిస్తుంది. జిల్లాల్లోనూ రియల్టీ రంగం నిర్మాణాత్మకంగా తీర్చిదిద్దడానికి అవసరమైన వృత్తి నైపుణ్యాలను కొత్త కార్యాలయం ద్వారా అందించడానికి ఆస్కారం ఉంటుందన్నారు. ఇది జిల్లాలకు చెందిన డెవలపర్‌లు తమ విజ్ఞానం మరియు నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి శిక్షణ మరియు అభివృద్ధి కార్యక్రమాలను క్రమం తప్పకుండా యాక్సెస్ చేయగలిగిన ప్రతిష్టాత్మకమైన కేంద్రంగా నిలుస్తుందన్నారు.
ప్రభుత్వ విధానాలు, అభివృద్ధి వికేంద్రీకరణ కారణంగా వరంగల్‌తో సహా వివిధ జిల్లాల్లో గణనీయమైన అభివృద్ధిని చూస్తున్నాము. ఈ విధానం రియల్ ఎస్టేట్ రంగానికి ఎంతో మేలు చేసింది. ఉపాధి అవకాశాలను సృష్టించడం, బహుళ కేంద్రాలకు అభివృద్ధిని విస్తరిస్తున్న ప్రభుత్వానికి క్రెడాయ్ తెలంగాణ ప్రెసిడెంట్ ఎలెక్ట్ ప్రేంసాగర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.
అన్ని జిల్లాలను పారిశ్రామికాభివృద్ధి నోచుకుంటే జిల్లాల నుంచి హైదరాబాద్ నగరానికి వలసలు నియంత్రణలోకి వస్తాయని అన్నారు. జిల్లాల నుండి డెవలపర్‌ల ప్రోత్సాహిస్తూ దిశానిర్దేశం చేయడంలో నూతన కార్యాలయం వేదికగా మారుతుందన్నారు. వరల్డ్ క్లాస్ రియల్ ఎస్టేట్ రంగానికి కేంద్రంగా తెలంగాణను తీర్చిదిద్దడంలో క్రెడాయ్ తెలంగాణ కట్టుబడి ఉందని రాష్ట్ర కార్యదర్శి కె. ఇంద్రసేనా రెడ్డి అన్నారు. ఈ పరిశ్రమ శక్తి సామర్థ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా కృషి చేస్తామన్నారు. అందుకు క్వాలిటీ స్కిల్ డెవలప్ మెంట్ అనేది అత్యంత ముఖ్యమైన విషయం. అందుకే పరిశ్రమ భవిష్యత్ అవసరాలను పరిగణనలోకి తీసుకుని అంతర్జాతీయ ప్రమాణాలను అవలంభించేలా ప్రణాళికలు, మార్గనిర్దేశనం చేయడంలో క్రెడాయ్ తెలంగాణ నూతన కార్యాలయం సహకరిస్తుందన్నారు. క్రెడాయ్ సభ్యులు, సిబ్బందికి అవసరమైన మెరుగైన నైపుణ్యాలను అందించి గ్లోబల్ కాంపిటీషన్‌కు అనుగుణంగా తీర్చిదిద్దేలా ఈ కార్యాలయాన్ని వేదికగా చేసుకుంటామన్నారు. చేవెళ్ల ఎంపీ జి రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ప్రకాష్‌గౌడ్, డి.సుధీర్‌రెడ్డితో పాటు సిఐఐ తెలంగాణ చైర్మన్ శేఖర్‌రెడ్డి క్రెడాయ్ నేషనల్ సెక్రటరీ జి రామ్ రెడ్డి, నేషనల్ కమిటీ బృందం సభ్యులు పాల్గొన్నారు.




# ఎకనామిక్ టైమ్స్ అవార్డుకు ఎంపికైన టీఎన్ఆర్ గ్రూప్

హైదరాబాద్-విశాల భారతి: పర్యావరణహితమైన భవన నిర్మాణ మెటీరియల్స్ తయారీలో టి ఎన్ ఆర్ గ్రూప్ మరో ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపికైంది. ఎకోఫ్రెండ్లీ మెటీరియల్స్ తయారీలో పేరుగాంచిన ఎకనామిక్ టైమ్స్ అవార్డు వరించింది. ఈ అవార్డును నటి మృణాల్ ఠాకూర్ చేతుల మీదుగా టి ఎన్ ఆర్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విక్రమ్ కుమార్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసాధారణ రీతిలో ఆదరిస్తున్నందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పర్యావరణ అనుకూలమైన, వినూత్న తయారీలో అగ్రగామిగా నిలిచేందుకు కృషి చేస్తామన్నారు. టి ఎన్ ఆర్ గ్రూప్ ప్రయాణంలో మద్దతుగా నిలిచిన కస్టమర్లందరికీ, భాగస్వాములకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. తమపై ఉంచిన నమ్మకం, ఇచ్చిన



ప్రోత్సాహం ఈ రంగంలో మరెన్నో లక్ష్యాలను అధిరోహించడంలో స్ఫూర్తినిస్తాయన్నారు.




## భారీ వ్యూస్‌తో యూట్యూబ్‌ని షేక్ చేస్తున్న పవన్ 'బ్రో' టీజర్

పవర్ స్టార్ పవన్ కల్యాణ్, మెగా యంగ్ హీరో సాయి ధరమ్ తేజ్ కలిసి నటిస్తోన్న లేటెస్ట్ మూవీ 'బ్రో'. ఈ సినిమాపై ప్రేక్షకుల్లో చాలా అంచనాలే ఉన్నాయి. కోలీవుడ్ స్టార్ యాక్టర్ కమ్ దర్శకుడు సముద్రఖని ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. తమిళంలో హిట్ అయిన వినోదయ సిత్తం మూవీకి రీమేక్‌గా 'బ్రో' రూపొందుతోంది. ఇక ఇప్పటికే ఈ మూవీ నుంచి విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్స్ ప్రేక్షకాభిమానుల్లో ఫుల్ హైప్ క్రియేట్ చేయగా.. ఇటీవల మేకర్స్ అదిరే అప్డేట్‌తో ఆ హైప్‌ని రెట్టింపు చేశారు. ఈ చిత్రం టీజర్‌ని రిలీజ్ చేశారు. ఈ టీజర్ చూస్తుంటే థియేటర్లలో గూస్ బంప్స్ తెప్పించేలా ఉంది. ఇందులో పవన్ లుక్ ఓ రేంజ్‌లో ఉంది. అతడి మాటలు, డైలాగ్స్ ప్రేక్షకుల్లో ఫుల్ జోష్ నింపాయి. ఆయన స్టైల్, స్వాగ్, స్మైల్ అభిమానులను ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా థమన్ బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ అదిరిపోయిందనే చెప్పాలి. మొత్తంగా పవన్, సాయి ధరమ్ తేజ్‌కు ఇది సూపర్ హిట్ కొట్టేలా అనిపిస్తోంది. దీంతో అభిమానుల సంతోషానికి అవదుల్లేకుండా పోయాయి. ఈ టీజర్ కోసం కళ్లు కాయలు కాచేలా ఎదురుచూసిన ఫ్యాన్స్ తెగ సంబరపడిపోయారు. కాగా ఈ టీజర్ ఇప్పుడు యూట్యూబ్ లో దూసుకెళ్తోంది. ఎవరూ ఊహించని రెస్పాన్స్ తో అదరగొడుతోంది. ఇప్పటికీ 31 మిలియన్లకి పైగా వ్యూస్ తో పరుగులు పెడుతోంది. ఇక అన్ని పనులు పూర్తిచేసుకొని ఈ చిత్రం జూలై 28న థియేటర్లలో విడుదల కానుంది. ఇక మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ డైలాగ్స్ రాయగా.. ఎస్.థమన్ మ్యూజిక్ డైరెక్టర్‌గా ఉన్నాడు. ఇందులో తేజ్ సరసన కేతిక శర్మ, ప్రియా ప్రకాశ్ వారియర్ కనిపించనున్నారు.



## జులై 3న రామ్ పోతినేని టైటిల్ అనౌన్స్‌మెంట్

డైరెక్టర్ బోయపాటి శ్రీను దర్శకత్వంలో రామ్ పోతినేని హీరోగా 'బోయపాటిరాపో' అనే వర్కింగ్ టైటిల్‌తో ఓ సినిమా రూపొందుతోంది. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ దాదాపు పూర్తవుతోంది. ఇక ఇప్పటికే ఈ మూవీ నుంచి రిలీజైన పోస్టర్స్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలను పెంచేశాయి. దీనికోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తుండగా.. ఇటీవలే ఈ మూవీ రిలీజ్ డేట్‌ను కూడా మేకర్స్ ప్రకటించారు. సెప్టెంబర్ 15వ తేదీన ఈ మూవీని రిలీజ్ చేయనున్నట్టు చిత్ర యూనిట్ వెల్లడించింది. ఇక ఇదంతా ఒకెత్తయితే ఈ మూవీ టైటిల్‌ను మేకర్స్ ఇప్పటివరకు వెల్లడించలేదు. దీంతో ఈ మూవీకి టైటిల్ ఎలా ఉంటుందా అని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో ఈ సినిమా టైటిల్ అనౌన్స్‌మెంట్‌కు డేట్, టైమ్ ఫిక్స్ అయ్యాయి. ఈ టైటిల్ గ్లింప్స్ రిలీజ్ వివరాలను చిత్ర యూనిట్ ప్రకటించింది. జూలై 3న ఉదయం 11 గంటల 25 నిమిషాలకు ఈ మూవీ టైటిల్ గ్లింప్స్ రిలీజ్ చేయనున్నట్టు చిత్ర యూనిట్ ప్రకటించింది. ఈ మేరకు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ ట్వీట్ చేసింది. "మాస్ మ్యాడ్‌నెస్‌ను తీసుకొస్తున్నాం. మ్యాసివ్ ఎనర్జిటిక్ బోయపాటిరాపో టైటిల్ గ్లింప్స్‌ను జూలై 3వ తేదీ ఉదయం 11 గంటల 25 నిమిషాలకు తీసుకొస్తున్నాం" అని ట్వీట్ చేసింది. ఈ మేరకు నీటిలో యాక్షన్ సీన్ పోస్టర్‌ను పోస్ట్ చేసింది. ఈ పోస్టర్‌లో కత్తి పట్టుకున్న రామ్.. విలన్లను నరుకుతున్నట్టుగా ఉంది. కాగా, ఈ చిత్రానికి స్కంద అనే టైటిల్ ఫిక్స్ చేసినట్టు ఇప్పటికే పుకార్లు వస్తున్నాయి. ఈ విషయంపై జూలై 3న స్పష్టత రానుంది. ఈ సినిమాలో యంగ్ హీరోయిన్ శ్రీలీల కథానాయికగా నటిస్తుండగా.. ఎస్.థమన్ సంగీతం అందిస్తున్నాడు. శ్రీనివాస చిట్టూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

## డిసెంబర్ లో 'ఘంటసాల ది గ్రేట్' బయోపిక్



అమర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు జీవిత కథ ఆధారంగా రూపొందిన చిత్రం 'ఘంటసాల ది గ్రేట్'. టైటిల్ పాత్రలో యువ గాయకుడు కృష్ణ చైతన్య, ఆయన భార్య సావిత్రి పాత్రలో మృదుల నటించారు. అన్యుక్తరామ్ ప్రొడక్షన్స్ బ్యానర్ పతాకంపై శ్రీమతి ఫణి నిర్మాతగా, గాయకుడు జి.వి భాస్కర్ నిర్మాణ సారధ్యంలో ఈ చిత్రం తెరకెక్కింది. 'ఘంటసాల పాటశాల' సంకలన కర్త సి.హెచ్. రామారావు దర్శకత్వం వహించారు. షూటింగ్ తదితర కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ చిత్రం డిసెంబర్‌లో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా ఈ చిత్రం పోస్టర్‌ను ఫిల్మ్ చాంబర్‌లో ప్రముఖ నిర్మాత సి. కల్యాణ్ ఆవిష్కరించారు. ప్రముఖ నిర్మాత సి. కల్యాణ్ మాట్లాడుతూ ''ఘంటసాల అనగానే మనందరి ఒళ్లు పులకరిస్తుంది. మన నరనరాన ఆయన పేరు ఉండిపోయింది. అలాంటి గొప్ప వ్యక్తి కథతో, ఘంటసాలగారి మీద ఉన్న అభిమానంతో దర్శకుడు రామారావు ఈ ప్రయత్నం చేశారు. ఈ ప్రయత్నానికి నిర్మాతలు చక్కని సహకారం అందించారు. ఘంటసాల గారి మీద మనకున్న అభిమానాన్ని చూపించాలంటే ఈ సినిమాను సూపర్‌హిట్ చేయాలని ఫిల్మ్ ఇండస్ట్రీ తరఫున ప్రేక్షకులు అందరినీ కోరుతున్నా. టైటిల్ పాత్ర పోషించిన గాయకుడు కృష్ణ చైతన్యకు మంచి భవిష్యత్తు ఉండాలని ఆశిస్తున్నా'' అని అన్నారు. తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి అధ్యక్షుడు కె.ఎల్. దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ ''ఈ మధ్యకాలంలో చాలా బయోపిక్‌లు వస్తున్నాయి. అసలు తీయాల్సింది ఘంటసాల గారిది. లేట్ అయినా గానీ మంచి ప్రయత్నం చేశారు. చరిత్రను ఈ జనరేషన్ తెలియజేయడం చాలా అవసరం'' అని అన్నారు.



## పాయల్ని మిస్ గైడ్ చేసిందెవరు ?

ఢిల్లీ బ్యూటీ పాయల్ రాజ్ పుత్ తొలి సినిమా 'ఆర్ ఎక్స్ 100' తో ఓ మెరుపు మెరిసిన సంగతి తెలిసిందే. అమ్మడి హాట్ అందానికి కుర్రాళ్లంతా ఫిదా అయ్యారు. అటు పై వరుస అవకాశా లతో కొన్నాళ్లు బిజీ గానే కనిపించింది. ఆ తర్వాత అమ్మడి వేగం ఒక్కసారిగా తగ్గింది. దీంతో కోలీవుడ్..శాండిల్ వుడ్ అంటూ రెండు పడవల ప్రయాణాన్ని కొన్నాళ్లు సాగించింది. ఇప్పటికీ అలాగే కొనసాగుతుంది. అలాగని టాలీవుడ్ ని విడిచిపెట్టలేదు. వచ్చిన అవకాశాలు సద్వినియోగం చేసుకుంటుంది. 'కిరాతాక'..'మంగళవారం' లాంటి రెండు సినిమాలు చేస్తుంది. కానీ ఆరంభంలో పాయల్ వేగం చూసి టాలీవుడ్ లో పెద్ద హీరోయిన్ అవుతుందని భావించారు. కానీ అమ్మడి కెరీర్ అలా సాగలేదు. ఈ నేపథ్యం లో తాజాగా ఓ ఇంటర్వ్యూలో కెరీర్ ఆరంభంలో ఎదురైన అనుభవాల గురించి చెప్పుకొచ్చింది. ఆవేంటో ఆమె మాటల్లోనే.. 'ఆర్ఎక్స్ 100 సినిమా విజయం తర్వాత నేనొక్కదాన్నే హైదరాబాద్ లో ఉన్నా. దీంతో కొంతమంది అడ్వాంటేజ్ తీసుకున్నారు. నన్ను మిస్ గైడ్ చేశారు. కొంతమంది దర్శకులు తప్పదోవ పట్టించారు. నా ఇమేజ్ ని వాడుకున్నారు. అప్పడా విషయాలేవి నాకు అర్థం కాలేదు. అసలు నా వెనుక ఏం జరుగుతుందో ఓ రకమైన డైలమా ఉండేది. ఏం చేయాలో తెలిసేది కాదు. ఇలా కొన్ని తప్పిదాలు జరిగాయి. అయితే ఇప్పడు బాగా అలోచించి నిర్ణయాలు తీసుకుంటున్నాను. కథల ఎంపిక విషయంలో ఎలా ఉండాలి? ఎలాంటి పాత్రలు ఎంపకి చేసుకోవాలి ? అనేది ఎక్కువగా ఆలోచించగల్గుతున్నా. అన్ని రకాలుగా కుదిరితేనే ఆ సినిమాకి సంతకం చేస్తున్నా. పరిశ్రమ లో వెంకటేష్ గారు చాలా మంచి మనిషి. ఆయన తో పనిచే గొప్ప అనుభూతి ని పంచింది. ప్రస్తుతం నెగటివిటీ ని వదిలేసి.. పాజిటివ్ గా ముందుకు వెళ్తున్నా' అని చెప్పుకొచ్చింది.

## బ్లడ్ అండ్ చాక్లెట్ ఫస్ట్ లుక్ విడుదల

**లెజండరీ డైరెక్టర్ శంకర్ ప్రొడక్షన్స్ అయిన ఎస్ పిక్చర్స్ పతాకంపై రూపొందిన ప్రేమిస్తే, వైశాలి, షాపింగ్ మాల్ లాంటి చిత్రాలన్నీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. అదే పంథాలో డైరెక్టర్ శంకర్ ప్రొడక్షన్ లో మొదటి సారి సస్పెన్స్ థ్రిల్లర్ గా బ్లడ్ అండ్ చాక్లెట్ చిత్రాన్ని నిర్మించారు. షాపింగ్ మాల్, ఏకవీర తదితర సెన్సిబుల్ చిత్రాలను రూపొందించి, జాతీయ అవార్డు కూడా సొంతం చేసుకున్న వసంతబాలన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఖైదీ, మాస్టర్, విక్రమ్ లాంటి చిత్రాలతో మంచి గుర్తింపు పొందిన అర్జున్ దాస్ హీరోగా, దుసరా విజయన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రం ఫస్ట్ లుక్ మరియు టీజర్ ట్విట్టర్ వేదికగా దిల్ రాజు విడుదల చేశారు. సస్పెన్స్ థ్రిల్లర్ గా రూపొందుతున్న ఈ చిత్రం తెలుగు, తమిళ భాషల్లో జూలై 21న విడుదలకానుంది. తెలుగులో ఎస్.ఆర్ డి.ఎస్ సంస్థ చిత్రాన్ని విడుదల చేయనుంది.. ప్రముఖ సంగీత దర్శకుడు జీ.వి. ప్రకాష్ నాలుగు అద్భుతమైన పాటలు అందించారు.**




## సర్కారు నౌకరి ఫస్ట్ లుక్

దర్శకేంద్రుడు కే.రాఘవేంద్రరావు నిర్మాతగా ఆర్.కె టెలీ షో ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్ పై గంగనమోని శేఖర్ దర్శకత్వంలో ''సర్కారు నౌకరి'' అనే నూతన చిత్రం తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. సింగర్ సునీత తనయుడు ఆకాష్ ఈ సినిమాతో హీరోగా తెరకు పరిచయం కాబోతోన్నారు. భావనా వళపండల్ హీరోయిన్‌గా ఎంట్రీ ఇస్తున్నారు. తాజాగా ఈ మూవీకి సంబంధించిన అప్డేట్‌ను మేకర్లు రిలీజ్ చేశారు. సర్కారు నౌకరి అంటూ రాబోతోన్న ఈ మూవీ ఫస్ట్ లుక్ ఇప్పుడు అందరిలోనూ ఆసక్తిని రేకెత్తిస్తోంది. మేకర్లు రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్‌లో హీరో సైకిల్ మీద కనిపిస్తుండటం.. బ్యాక్ గ్రౌండ్‌లో ఉన్న చెట్టుకి ఓ డబ్బా వేలాడటం, దానిపై 'పెద్ద రోగం చిన్న ఉపాయం' అని రాసి ఉండటం ఇవన్నీ కూడా సినిమా మీద మరింత ఆసక్తిని పెంచేస్తున్నాయి. హీరో ఆకాష్ కూడా ఎంతో సహజంగా కనిపిస్తున్నారు. ఒక్కడి ఆలోచనతోనే విప్లవం మొదలవుతుంది అని ఈ ఫస్ట్ లుక్‌తో మేకర్లు వదిలిన క్యాప్షన్ చూస్తుంటే సినిమాలో కథ ఎంతో లోతుగా, బలంగా ఉన్నట్టు అనిపిస్తుంది. ఈ సినిమాకు సురేష్ బొబ్బిలి నేపథ్య సంగీతాన్ని అందిస్తున్నారు.




## వినాయక చవితికి 'చంద్రముఖి 2' డోర్స్ ఓపెన్




ప్రముఖ డాన్స్ కొరియోగ్రాఫర్, హీరో, డైరెక్టర్ రాఘవా లారెన్స్ నటిస్తోన్న లేటెస్ట్ ప్రాజెక్ట్ 'చంద్రముఖి 2'. బాలీవుడ్ బ్యూటీ కంగనా రనౌత్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. లైకా ప్రొడక్షన్స్ వారు భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదల చేసిన పోస్టర్లు, టైటిల్ లుక్ పోస్టర్ నెట్టింట హల్ చల్ చేస్తూ.. సినిమాపై అంచనాలు భారీగా పెంచేశాయి. పీ వాసు డైరెక్షన్‌లో వస్తున్న ఈ మూవీ నుంచి మేకర్స్ అదిరే అప్డేను అందించారు. ఈ మూవీ రిలీజ్ డేట్‌ను అఫీషియల్‌గా అనౌన్స్ చేసింది. ఈ సినిమాను వినాయక చవితి సందర్భంగా విడుదల చేయనున్నట్టు చిత్రయూనిట్ ప్రకటించింది. రిలీజ్ తేదీని మాత్రం స్పష్టంగా వెల్లడించలేదు. అయితే, వినాయక చవితి ముందు వచ్చే శుక్రవారం అంటే సెప్టెంబర్ 15వ తేదీన చంద్రముఖి 2 విడుదలవుతుందని తెలుస్తోంది. తమిళం, తెలుగు, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో ఈ చిత్రం రిలీజ్ కానుంది. కాగా, చంద్రముఖి 2 విడుదల గురించి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న లైకా ప్రొడక్షన్స్ ట్వీట్ చేసింది. "ఎంతగానో ఎదురుచూస్తున్న చంద్రముఖి 2 ద్వారం గణేశ్ చతుర్థి నుంచి ఓపెన్ అవుతుందని ప్రకటించేందుకు థ్రిల్ అవుతున్నాం. తమిళం, హిందీ, తెలుగు, మలయాళం, కన్నడలో విడుదల చేయనున్నాం" అని లైకా ప్రొడక్షన్స్ ట్వీట్ చేసింది. చంద్రముఖి గదిలోకి రాఘవ లారెన్స్ చూస్తున్న ఫొటోను పోస్ట్ చేసింది. ఇదిలా ఉంటే ఇప్పటికే కంగనా రనౌత్ చంద్రముఖి 2 క్లైమాక్స్ సాంగ్ కోసం కళా మాస్టర్ జీ పర్యవేక్షణలో శిక్షణ తీసుకున్న స్టిల్స్ నెట్టింట హల్ చల్ చేసిన సంగతి తెలిసిందే. చంద్రముఖిలో వచ్చే వారాయి సాంగ్ తమిళ వెర్షన్‌తోపాటు విడుదలైన అన్ని భాషల్లో ఏ స్థాయిలో షేక్ చేసిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. మరి సీక్వెల్‌లో రాబోయే క్లైమాక్స్ సాంగ్ ఎలా ఉండబోతుందోనని ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్నారు అభిమానులు. కాగా ఈ చిత్రానికి గోల్డెన్ గ్లోబ్ అవార్డు విన్నర్ ఎంఎం కీరవాణి సంగీతం, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. చంద్రముఖి 2లో లెజెండరీ కమెడియన్ వడివేలు కీలక పాత్రలో నటిస్తున్నాడు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.